లక్ష్మీవిలాసకంపెనీ ప్రచురణములు. 4

Sumati Satakamu

(Expurgated Edition)

సుమతి శతకము.

అర్థము తాత్పర్య సహితము

(విద్యార్థుల కుపయోగము)

లక్ష్మీవిలాసకంపెని
బుక్కుసెల్లర్సు & పబ్లిషర్సు
ఏలూరు, కృష్ణాజిల్లా.

1918

మంజువాణీముద్రాక్షరశాల, ఏలూరు.

[వెల **0-2-0**

సుమతి శతకము.

అర్థము తాత్పర్యసహితము

విద్యార్థుల యుపయోగము కొఱకు

నీతివిలసితముగా

ప్రచురింపఁబడినది.

లక్ష్మీవిలాసకంపెని

బుక్కుసెల్లర్సు & పబ్లిషర్సు

ఏలూరు, కృష్ణాజిల్లా.

1918

[illegible].

వెల 0-2-0

శ్రీరస్తు.

ఈ శతకము చిరకాలమునుండి తెలుగుదేశమున లోకజ్ఞానము కాధారభూతమైన పవిత్రగ్రంథముగాఁ బఠింపఁబడుచున్నది. ఇంత కాలమీగ్రంథము నిలచుట కందలినీతియే ప్రధానము. శాస్త్రచర్చలచే శుష్కవాదముచేయు గ్రంథములవలెగాక, ఆంధ్రదేశ సంప్రదాయాను సారముగా ప్రస్తుత లోకమున కుపకరించు సమస్తవిషయము లిందుగలవు. రాజు, ప్రజలు, కుటుంబము, మితవ్యయము, లోకయాత్ర, కాపు, కరణము, వెచ్చము, మొదలగు లోకయాత్రకువలయు విషయములు, విలక్షణముగా వ్రాయబడి చదివిన కొలఁది చదువరుల బుద్ధి వైశద్యమును బట్టి, గ్రంథమందలి గంభీరభావములు తోఁచుచుండును.

ఇది ఒకప్పుడు వ్రాయఁబడిన గ్రంథమైనను ఎల్లకాలము ప్రతివానికివలయు నీతులుగలిగియుండుటచే పంచతంత్రమువలె సర్వత్రపఠనీయమై వెలయుచున్నది.

దీనిని భీమకవివ్రాసెనని ప్రతీతిగలదు. ఆవిషయము చారిత్రకపరిశోధనా శాణవిలీఢమై ప్రకాశించ వలసియున్నది. బాలురిందలి నీతులను సూక్ష్మబుద్ధితో విచారింతురుగాత!

ఇట్లు విధేయుడు,

నన్దిరాజు చలపతిరావు.

శ్రీ ర స్తు.

సు మ తి శ త క ము.

—————:o:—————

టీకాతాత్పర్యసహితము.

శ్రీరాముని దయచేతను
నారూఢిగ సకలజనులు◆నౌరాయనఁగా
ధారాళ మైన నీతులు
నోరూరఁగఁ జవులుపుట్ట◆నుడివెద సుమతీ. 1

టీ. సుమతీ=మంచిబుద్ధిగలవాఁడా, శ్రీరాముని దయచేతన్= శ్రీరాముని=శ్రీరాములవారియొక్క, దయచేతన్=కరుణచేతను, ఆరూఢిగన్=సుప్రసిద్ధిగ, సకలజనులు=సమస్తమైనజనులు, ఔరా యనఁగన్=అహాహాయని మెచ్చుకొనఁగా, నోరూరఁగన్=నోటి యందు నీరు ఊటలూరునట్లుగా, చవులు=రుచులు, పుట్టన్= పుట్టఁగా, ధారాళమైన=అడ్డపాటులేని, నీతులు (బాలురకు) మం చిజ్ఞానము గలుఁగు పద్ధతులను, నుడి వెదన్=చెప్పెదను.

తా. మంచిబుద్ధిగలవాఁడా! శ్రీరాములవారియొక్క కరుణ చే త సమస్తమైన జనులును అహాహాయని మెచ్చుకొను నట్లును నో టిలో నీటియూట లూరుచుండునట్లును రుచులుపుట్టునట్లును, ఎవ్వ రును అడ్డుచెప్పలేని నీతులను చెప్పఁబూనితిని.

క. అక్కఱకు రానిచుట్టము
మ్రొక్కిన వర మీనివేల్పు◆మోహరమునఁ దా

నెక్కినఁ బాఱనిగుఱ్ఱము
గ్రక్కున విడువంగవలయుఁ ♦ గదరా సుమతీ. 2

టీ. సుమతీ! అక్కఱకున్=అవశ్యమైన కార్యసమయమునకు, రానిచుట్టము=ఉపయోగింపనిబంధువును, మ్రొక్కినన్=నమస్కరించినను, (మనస్సులో ధ్యానముచేసి శరీరమునుగూడ శ్రమఁబెట్టఁదలఁచి యనేకములగు పుష్పములు మొదలగువానిని యచ్చ టచ్చటఁ దిరిగి తిరిగి తెచ్చి పూజలుచేసి యనేకవిధములుగ నమస్కారంబులుచేసినను.) వరము=అడిగినదానిని, ఈని=ఇయ్యని, వేల్పున్=దేవునిని, తాన్=తాను, మోహరమునన్=యుద్ధమందలి వ్యూహమందు, ఎక్కినన్=ఆరోహింపఁగ, పాఱని=పరుగెత్తని, గుఱ్ఱమున్=అశ్వమును, గ్రక్కునన్=వేగముగా, విడువంగవలయుగదరా=విడువవలయునుగదా.

తా. అవసరమునకు పనికిరాని చుట్టమును, నమస్కరించినప్పటికి కోరిన వరము లియ్యని దేవుని యుద్ధవ్యూహమునందు ఎక్కినను పరుగెత్తక వెనుకకు దిరుగు గుఱ్ఱమును వెంటనే విడిచిపెట్టుట మంచిది.

క. అడిగిన జీతం బియ్యని
మిడిమేలపుదొరను గొల్చి ♦ మిడుకుటకంటెన్
వడిగల యెద్దులఁ గట్టుక
మడి దున్నుక బ్రతుకవచ్చు ♦ మహిలో సుమతీ. 3

టీ. సుమతీ! మహిలోన్=భూమియందు, అడిగినన్=అడిగినప్పటికిని, జీతంబు=నెలజీతమును, ఇయ్యని=ఇయ్యనట్టి, మిడిమేలపు

దొరను=మిట్టిపడు ప్రభువును, కొల్చి=సేవఁజేసి, మిడుకుటకంటెన్
=జీవించుటకంటెను, వడిగలయెద్దులన్, =చురుకైన నడకగల యె
ద్దులను, కట్టుక=కట్టుకొని, మడిన్=పొలమును, దున్నుక=దున్ను
కొని, బ్రతుకవచ్చున్=జీవింపవచ్చును.

తా. ఓమంచి బుద్ధిగలవాఁడా! నెలయయిన వెంటనే సేవకున
కు జీత మడుగకయే యిచ్చుట ప్రభువుయొక్క ధర్మము. అట్లుఁగాక
యడిగినను జీతమియ్యక మిట్టిపడు ప్రభువు నాశ్రయించి వానిని
సేవించుటకంటెఁ జురుకుఁగల యెద్దులను గట్టుకొని పొలముఁ దు
న్నుకొని బ్రతుకుటయే మంచిది.

క. అడియాస కొలువుఁ గొలువకు
గుడిమణియము సేయఁబోకు • కుజనులతోడన్
విడువక కూరిమి సేయకు
మడవిని దోడరయ కొంటి • యరుగకు సుమతీ. 4

టీ. సుమతీ! గుడిన్=గుడియందు, మణియము=అధికారము
ను, చేయన్=చేయుటకు, పోకు=వెళ్ళకుము, విడువక=విడచిపెట్టక,
(పనియున్నపుడును లేనపుడును విడిచిపెట్టక) కుజనులతోడన్=చె
డ్డవాండ్రతో, కూరిమి=స్నేహము, చేయకుము=చేసికొనకుము,
అడవినిన్=అడవియందు, తోడు=సావాసము, అరయక=విచారిం
పక, ఒంటి=ఒంటరిగా, అరుగకు=పోకుము.

తా. ఏదియో పెద్దలాభము కలుగునను నాశతో నొకనిని
సేవించుట గుడికి నధికారమునుచేయుట చెడ్డవారితోఁ బనియున్న
నిమిషకాలముతప్ప నెప్పుడును స్నేహముగానుండుట అడవికిఁబో

వునప్పుడు సావాసములేకుండ నొంటరిగా వెళ్లుట కూడదు.

క. అధరము గదలియుఁ గదలక
మధురము లగు భాష లుడిగి ♦ మౌనవ్రతుఁడౌ
నధికార రోగపూరిత
బధిరాంధక శవముఁజూడఁ ♦ బాపము సుమతీ. 5

టీ. సుమతీ! అధరము=పెదవి,కదలియుఁ=కదలినట్లును,కదలక=కదలకున్నట్లు, మధురములగు=తియ్యనివైన, భాషలు=మాటలు, ఉడిగి=విడిచిపెట్టి, (కోరినప్పుడు మనస్సునిచ్చి చక్కఁగామాటలాడక) మౌనవ్రతుఁడౌ=మాటలాడకుండునట్టి, అధికార=అధికారమనే, రోగ=గొప్పజబ్బుచేత, పూరిత=నిండినవాఁడు కనుకనే, బధిర=చెవిటిదైన, అంధక=గుడ్డిదైన, శవముఁ=పీనుగును, జూడఁ=జూడఁగా, పాపము=పాపము, వచ్చును.

తా. అధికారివద్దకు తనకంటె తక్కువవాఁడు వచ్చినప్పుడు వానిని తన సమానునిగాఁదలఁచి వానితో చక్కఁగ మాటలాడి వానికార్యమును నెరవేర్చుటయుత్తమము. అట్లుగాక అట్టివాఁడు వచ్చినప్పుడు "నేనధికారిని, నాకేమిలోటు, ఈవచ్చినవాఁడు నా క్రింద నౌకరుకదా! వీడెంత, వీనితో మాటలాడుటనాకు పరువా" యని బిఱ్ఱబిగిసికొని యావచ్చినవాడెంత ప్రాధేయపడినను వానితో మాటైన మాట్లాడక యూరక మూగవానివలె అధికారియుండును. అతనికెంతచెప్పినను వినబడదు కన్నులుకనపడవు వానితో మాట్లాడినంతమాత్రమున తనకు పరువుతగ్గిపోవునని పెదవినిగూడకదల్పడు. లోకములో మనుష్యులకు గొప్పజబ్బు చేయుటచే

త కన్నులుపోవుట చెవిటిదనమువచ్చుట సహజము. ఈఅధికారికి గూడ నధికారమనే పెద్దరోగమువచ్చి చెవుడు, గ్రుడ్డిదనమును వచ్చినవి. పీనుగులు లోకములో పిలిచినమాటలాడవు. వానికి కన్నులు కనపడవు ఈఅధికారమనే జబ్బువచ్చి యధికారికి గ్రుడ్డిదనము చెవుడు ఏర్పాటుకాఁగా జనులువీనిని పీనుగువలె గ్రుడ్డివాఁడును చెవిటివాఁడునై ఉండఁగ పీనుగనితలంతురు అట్టిపీనుగును చూచుటచేత పాపమువచ్చును.

క. అప్పుగొని చేయువిభవము
ముప్పునఁ బ్రాయంపుటాలు ♦ మూర్ఖుని తపముం
దప్పరయని నృపురాజ్యము
దెప్పరమై మీఁద గీడు ♦ దెచ్చుర సుమతీ.

టీ. సుమతీ! అప్పుఁగొని=ఋణముఁదీసుకొని, చేయు=చేయునట్టి, విభవము=గొప్ప గొప్ప వేడుకయు, ముప్పునన్=ముసలితనములో, ప్రాయంపుటాలు(ప్రాయంపు + ఆలు)=పడుచుపెండ్లాము ను, మూర్ఖుని=చదువులేనిమొద్దుయొక్క, తపమున్=తపస్సియును, తప్పు=నేరమును, అరయని=విచారింపని, నృపు=రాజ్యముయొక్క, రాజ్యము=పరిపాలనము, దెప్పరమయి=సహింపరానిదై, మీఁదన్=పిమ్మట, కీడు=అపాయమును, దెచ్చుర=తెచ్చునురా!

తా. తనదగ్గర డబ్బులేనప్పుడు లేనిపోని హెచ్చులకు పోయి గొప్ప గొప్ప ఋణములుచేసి వేడుకలు చేయుట యుక్తముకాదు. ముసలితనములో పడుచుపెండ్లాము దొరికినదను సంతోషము క లుగునుగాని తరువాత నెంతయో విపత్తు గలుగును. కాబట్టి అ

సోఁకోర్చు వాఁడె మనుజుఁడు
తేఁకువ గలవాఁడె వంశ ♦ తిలకుఁడు సుమతీ. 9

టీ. సుమతీ! ఆఁకొన్నకూడె=ఆఁకలిఁ గలిఁగినప్పుడు పెట్టిన యన్నమే (ఆసమయమున భోజనములోనికిఁ దగినపదార్థములు లేకపోయినప్పటికి,) అమృతము=అమృతముతో సమానమైనది, దాత=దాతయనఁగా, తాఁకు=మనస్సునొచ్చుకొనుటను, ఒందక =పొందక, ఇచ్చువాఁడె=ఇచ్చునట్టివాఁడె, మనుజుఁడు=మనుష్యుఁడనఁగా, సోఁకు=కష్ట నిష్ఠూరములను, ఓర్చువాఁడె=సహించువాఁడే, వంశతిలకుఁడు, వంశ=కులమునకు, తిలకుఁడు=బొట్టువంటివాఁడు, అనఁగా (మనుష్యునకు బొట్టుఎట్లుఅలంకారమో పురుషుడు కులమున కట్టులసలంకారము.) తేఁకువ=ధైర్యము, గలవాఁడె=గలిగినట్టి వాఁడెసుమా.

తా. లోకములో అమృతము అనఁగా దేనిని భుజించినయెడల మనుష్యులు చావరో అట్టిది యమృతము. ఎక్కువగా ఆకలిగలిగినప్పుడు అన్నముతినని యెడల చచ్చిపోవును. అట్టిసమయములో ఎట్టియన్నమైనను తినినయెడల ఆకలితగ్గిజీవించును. ఆయన్నము చచ్చుటకు సిద్ధముగానున్న వానిని బ్రతికించుచున్నదిగాని యాయన్నమే అమృతము. దాతయనఁగా దరిద్రుడెవడైన వచ్చి యాచించునప్పుడుతనమనస్సు నొచ్చుకొనకుండ తనశక్తికొలఁదిని సహాయము చేయువాఁడేయగును మగవాఁడై పుట్టినందుకు తనకుగలుగు కష్టనిష్ఠురముల కోర్చి కష్టమువచ్చినప్పుడు దుఃఖింపక సౌఖ్యముగలిగినప్పుడు సంతోషింపక రెంటిని సమానముగా నెంచుకొ

నువాఁడే మగవాఁడు. ధైర్యముగలవాఁడే వంశములను ఉద్ధరించి నల్గురిలోని మెప్పుఁబడువాఁడగును.

క. ఆఁకలి యుడుగని కడుపును
వేఁకటి యిల్లాలి పదుపు ♦ విడువని బ్రతుకుం
బ్రాఁకొన్న నూతియుదకము
మేఁకల పాడియును రోఁత ♦ మేదిని సుమతీ. 10

టీ. సుమతీ! మేదినిఁ=భూమియందు, ఆఁకలి=క్షుత్తు, ఉడుగని=పోని, కడుపును=తిండియును, వేఁకటి=గర్భముగల, (కడుపుతోనున్న) ఇల్లాలి=భార్యయొక్క, పొందు=కలియిక, విడువని=విడిచిపెట్టని, (కష్టములనుండి విడువఁబడని వాని జీవనము) బ్రతుకుఁ=జీవనమును, ప్రాఁకొన్న=ప్రాఁకుఁబడిన, నూతియుదకము=నూతినీరును, (పాడునీరు) మేఁకలపాడియును, రోఁత=అసహ్యమునుబుట్టించును.

తా. ఆకలిగలవానికి కడుపునిండునట్లుగా నన్నము పెట్టవలయునుగాని కడుపునిండునట్లుగా నన్నము పెట్టకున్నయెడల ఫలము లేదు సరిగదా పాపముకూడవచ్చును. కడుపుతోనున్న నాఁడువారితో కలియఁగూడదు. దానివలన చాలరోగములువుట్టి చిట్టచివరకు చనిపోవును. వివిధములైన కష్టములనుబొందుచు నెట్లో కాలము గడుపుటయే ప్రధానముగాఁదలఁచుకొని జీవించుటకంటె మరణమే యనేకవిధముల మంచిది. వాడుకలేని బావినీటిని త్రాగినయెడల వానిలో చిన్న చిన్న పురుగులు పాచి మొదలగునవియుండి వాసన కలిగి రోగములుకల్గును. మేఁకలపాడివలన అసహ్యముకలుగును

దుర్వాసన కలిగియుండుటచే నసహ్యము కలిగించును.

క. ఇచ్చునదె విద్య రణమునఁ
జొచ్చునదే మగతనంబు • సుకవీశ్వరులన్
మెచ్చునదె నేర్పు వాదుకు
వచ్చునదే కీడు సుమ్ము • వసుధను సుమతీ. 11

టీ. సుమతీ! వసుధను=భూమియందు, విద్య=చదువుఅనఁగా, ఇచ్చునదె సుమ్మా=ఇతరులకు చెప్పినదియేసుమా, మగతనము= శౌర్యము, రణము=యుద్ధమందు, చొచ్చునదే సుమ్మా=చొరబడునదియేసుమా, నేర్పు=నేర్పరితనమనఁగా, సుకవీశ్వరులన్=మంచికవులను, మెచ్చునదె సుమ్మా=స్తోత్రముచేయునదియే సుమా, కీడు = చెఱుపుఅనఁగా, వాదుకు = వివాదమునకు, వచ్చునదే సుమ్మా = వచ్చునట్టిదియేసుమా.

తా. మనుష్యుండు తాను చదువుకున్నంతమాత్రముచేత నది చదువుకాదు. అంతటితో నాతని సామర్థ్యము వెల్లడిగాదు. అతని తెలివి తేటలు బయలుపడవు. ఇక తానుచదువుకొనిన చదువును కొంతమందికి చెప్పినప్పుడు యీతని చదువుసామర్థ్యము తెలివితేటలు బయలుఁబడును. కాబట్టి పదిమందికిచెప్పఁగలిగిన చదువే చదువుగాని మరియొకటి చదువుకాదు. మగతనము కలిగినందుకు పల్గురితో పోట్లాడుట నిష్కారణముగా వారిని కొట్టబోవుటయు గాదు యుద్ధములోనికిపోయి తనసామర్థ్యమచ్చటచూపి శత్రువులను జయించవలయును. మంచికవీశ్వరులను మెచ్చుకొనునట్టి తెలివియేనేర్పు. అట్టినేర్పుతో నుండవలెను. వివాదమునకువచ్చుట

వలన కీడుకలుగును.

క. ఇమ్ముగఁ జదువని నోరును
నమ్మా యని పిలిచి యన్న ♦ మడుగని నోరుం
దమ్ములఁ బిలువని నోరును
గుమ్మరి మను ద్రవ్వినట్టి ♦ గుంటర సుమతీ. 12

టీ. సుమతీ! ఇమ్ముగన్=ఇంపుగా, చదువని=చదువఁగలిగి యు చదువనినోరును, అమ్మా=అని, పిలిచి, అన్నము=భోజనమును, అడుగనినోరున్=అడుగనట్టినోరును, తమ్ములన్=సోదరులను, పిలువనినోరును=పిలువనట్టినోరును, కుమ్మరి=కుమ్మరివాడు మనున్=మన్నును, త్రవ్వినట్టు=త్రవ్వెడు, గుంటర=గుంటయగునురా?

తా. తాను చదువఁగలిగియు చదివినయెడల నితరులకు తెలిసిపోవునని చదువకయున్నవానినోరును తల్లితోఁ పోరాడి యాఁ పెతోఁ దుండుచు కోపముచే అమ్మా నాకు అన్నముపెట్టుమని యడుగనివానినోరును తన తమ్ములమీఁద క్రోధముచే తమ్ముడాయని పిలువనినోరును కుమ్మరివాఁడు మట్టిద్రవ్వుగోయ్యియనుటయా! కుమ్మరివాని మట్టిద్రవ్వుగుంటతో సమానమైనదని యర్థము. కుమ్మరివానిగుంట ఎందుకు ప్రయోజనములేక అసహ్యముగానుండును అదియునుగాక కుమ్మరి మన్నుద్రవ్వుగోతిని నింటిప్రక్కనే పెట్టుకొనును ఒక్కొకప్పుడు చీఁకటిరాత్రులలో దానిలోపడిపోవును. అట్టుల నాపురుషుఁడును తల్లితోను సోదరులతోను పోరాడి నాశనమును పొందును.

క. ఉడుముండదె నూఱేండ్లును
బడియుండదె పేర్మిఁ బాము ♦ పదినూఱేండ్లున్
మడువునఁ గొక్కెర యుండదె
కడు నిల బురుషార్థపరుఁడు ♦ గావలె సుమతీ. 13

టీ. సుమతీ! ఇలన్ = భూమియందు, ఉడుము = ఉడుమను అను జంతువు, నూఱేండ్లు = నూఱుసంవత్సరములును, ఉండదే = ఉండదా? పాము = సర్పము, పదినూఱేండ్లున్ = వేయి సంవత్సరములును, పేర్మిన్ = అతిశయముతో, పడియుండదే = పడియుండదా, కొక్కెర = కొంగ, మడువునన్ = మడుగున, ఉండదే = ఉండదాఅని, (వీనివలననేమి ప్రయోజనములేదు అనుట.) కడున్ = మిక్కిలి, పురుషార్థపరుడు = ధర్మార్థకామమోక్షములును, నాల్గుపురుషార్థములయందు ఆసక్తిగలవాడు. కావలెన్ = కావలెను.

తా. ప్రపంచములో ఉడుము నిష్ప్రయోజనముగా నూఱు సంవత్సరములు బ్రతికియుండును. అట్లులనే పాము వేయిసంవత్సరములు అందఱను కఱచుచు బాధించుచు పట్టుబడునప్పుడు దెబ్బలుదినుచు పాఱిపోవుచు పొట్టనింపుకొనుచు బ్రతుకుచుండును. అటులనే కొంగ మడుగులో తనదగ్గరకు వచ్చెడి చేపలనన్నిటిని మెక్కుచు వృథాగా గాలము గడుపుచుండును. గాబట్టి అట్లుగాక పురుషుడు నాల్గుపురుషార్థములయందు నాసక్తిగలవాడై యుండుటయుక్తము.

క. ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱఁగునఁ గలుగనేర్చు ♦ నెయ్యెడలం దా

నెత్తిచ్చి కరఁగి పోసిన
నిత్తడి బంగార మగునె ♦ యిలలో సుమతీ. 14

టీ. సుమతీ! నీచునకున్=చెడ్డవానికి, ఉత్తమగుణములు=మంచిగుణములు, ఎత్తెఱఁగునన్ (ఏ + తెఱఁగునన్)=ఏవిధముగా, కలుగనేర్చున్=కలుగుటసంభవించును, ఎయ్యెడలన్ (ఏ + ఎడలన్)=ఎచ్చోటనైనను, తాన్=తాను, ఎత్తు=సరియైనతూనిక, ఇచ్చి, ఇత్తడిన్=ఇత్తడినైనను, కరఁగి=కరిగించి, పోసినన్=పోతపోసినను, బంగారమగునె=బంగారముగమారునా అనఁగా? మారదు.

తా. ఎంత బంగారముంచినను అంత నిత్తడికి నెత్తిచ్చి పోతపోసినను బంగారము కానివిధముగ చెడ్డవానికి మంచిగుణములు ఏవిధముగ గూడ గలుగవు.

క. ఉడికము దాఁగెడు హయమును
మదమున నుప్పొంగుచుండు ♦ మత్తేభంబున్
మొదవుకడ నున్న వృషభము
జదువని యూసిచుకడకుఁ ♦ జనకుర సుమతీ. 15

టీ. సుమతీ! ఉడికమున్=సిటిని, దాఁగెడున్=తాఁగునట్టి హయమును=గుఱ్ఱమును (దగ్గఱకు) మదమునన్=పొగరుపట్టుటచేత, ఉప్పొంగుచుండు=ఉద్రేకించితిరుగు, మత్తేభంబున్ (మత్త + ఇభమున్)=మదపుటేనుగును(దగ్గఱకు) మొదవు=ఆవుయొక్క కడన్=దగ్గఱను, ఉన్న=ఉన్నట్టి, వృషభమున్=ఎద్దు, (దగ్గఱకు) చదువని=చదువురాని, యూసిచుకడకున్=చెడ్డవాని దగ్గఱకు, చనకుర=పోకురా.

తా. నీరుతాగుచున్న గుఱ్ఱముదగ్గరకు వెళ్ళకూడదు. ఏల యన అది నిర్మలమైన నీరు తాగుచున్నప్పుడు దానివద్దకు మనుష్యుడు వెళ్లిన దాని మనస్సు కలతబాఱి వచ్చినవానిని చావదన్నును. మదించిన యేనుగు దగ్గరకు వెళ్లిన అది క్రిందుమీదును గానక చంపివేయును. ఆవును కలియవలెననియున్న ఎద్దుదగ్గరకు పోయిన కొట్టుటకు దానిని నిరుత్సహింపచేయుటకు వచ్చినాడను కోపముచేత చంపివేయును. ఏమియు పొట్టఁగోసినను నక్షరవుముక్కలేనివానికడకు వెళ్లినయెడల వచ్చినవానిసంగతి కనిపెట్టలేక వానిని నిందించును.

క. ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ ♦ వివరింపంగా
నపకారికి నుపకారము
నెప మెన్నక సేయువాఁడు ♦ నేర్పరి సుమతీ. 16

టీ. సుమతీ! ఉపకారికిన్ = మంచిచేసినవానికి, ఉపకారమున్ = మేలును, చేయన్ = చేయుట, విపరీతము - విరుద్ధము, కాదు. వివరింపంగాన్ = విమర్శించిచూడఁగా, అపకారికిన్ = చెడ్డచేసినవారికి, నెపము = నేరమును; తప్పిదమును, ఎన్నక = దలంపక, ఉపకారమున్ = మేలును, చేయువాఁడు = చేయునట్టివాఁడే, నేర్పరి = కుశలుఁడు, నేర్పుగలవాడు.

తా. మేలుచేసినవానికి తిరిగి మేలుచేయుట గొప్పగాదు. అనఁగా నుపకారముచేసినవానికి యుపకారముచేయక చెడ్డచేయవలయుననిగాదు. మేలుచేసినవానికి తిరిగి మేలుచేయవలసినదే

కాని యటులనే చెడ్డచేసినవానికి చెడ్డచేయరాదు. ఏలయన చెడ్డచేసినవానికి తిరిగి చెడ్డచేసినయెడల దానిలోగౌరవములేదు. తనకు దానివలన వచ్చు ఫలమునులేదు. కాబట్టి తనకువాఁడు చెడ్డచేసినప్పటికి అచెడ్డను మరిచిపోయి చెడ్డచేసినవాఁడు మంచిచేసినవాఁడుగానేతలంచి మేలుచేసినయెడల చెడ్డవాఁడు సిగ్గుతెచ్చుకొని తానుచెడ్డచేసినప్పటికిని తనకు మంచిచేసినాడని సంతోషించి తానుకూడ సట్లుండుటకు ప్రయత్నించును కాబట్టి చెడ్డచేసినవానికి మంచిచేసినయెడల చెడ్డచేసినవాఁడును వేరుగ శిక్షబొందనక్కరలేకయే మంచివాడగుటకు సాధకమగును.

క. ఉపమింప మొదలు తియ్యన
కపటం బెడనెడను జెఱకు కైవడినే పో
నెపములు వెదకును గడపటఁ
గపటపు దుర్జాతిపొందు గదరా సుమతీ. 17

టీ. సుమతీ! కపటపుదుర్జాతిపొందు- కపటపు= కపటముగలిగిన, దుర్జాతి= చెడ్డవానియొక్క, పొందు= స్నేహము, ఉపమింపఁగ= పోల్చిచూడఁగా, చెఱకుకైవడినే= చెఱకువలెనే, మొదలు= ఆరంభము, తియ్యని= తీఁపుగలిగినది, ఎడనెడను= మధ్యమధ్య, కపటంబు= చెఱుపుచేయునది, కడపటఁ= చిట్టచివరకు, నెపములు= నేరములను; వెదకును, కదరా?= ఔనుగదా?

తా. చెడ్డవానితోచేయుస్నేహము, చెఱకుతినుటవంటిది. ఏలయన చెఱకునుమొదట తినునప్పుడు తియ్యఁగనుండి మధ్యమధ్య కొంచెముకొంచెముగా రుచితగ్గి చిట్టచివరకు వచ్చునప్పటికి రుచిలే

క చప్పగనుండును. అట్లే పెద్దవారిస్నేహము మొదటచక్కగా నుండును. పిమ్మట వారలతో గలియగనే వీనిని కొంచెముతక్కువగా జూచి వంచింతురు. రాను రాను వీనియందు దప్పులుపట్టి యీతనికి చాలయపకారముచేయుదురు.

క. ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాట లాడి ♦ యన్యులమనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాడు ♦ ధన్యుడు సుమతీ. 18

టీ. సుమతీ! ఎప్పటికి= ఏసమయమునకు, ఎయ్యది-(ఏ + అది = ఏది, ప్రస్తుతము= ప్రస్తావింపదగినదో, అప్పటికి= ఆసమయమునకు ఆమాటలు= ప్రస్తావింపదగినమాటలను, ఆడి= పలికి, అన్యుల= ఇతరులయొక్క, మనముల్= మనస్సులను, నొప్పింపక= కష్టపెట్టక, తాన్= తాను, నొవ్వక= కష్టపడక, తప్పించుక= దాటుకొని, తిరుగువాడె= తిరుగునట్టి మనుష్యుడే, ధన్యుడు= కృతార్థుడు.

తా. ఏసమయమున కేమాటలుమాటలాడిన నల్గురును సంతోషింతురో యామాటలుమాటలాడి నల్గురుమనస్సులు కష్టపడకుండజేసి తానుకష్టపడ సంచరించు వాడే కృతార్థుడు.

క. ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వ గూడ ♦ దదియెట్లన్నన్
సప్పంబు పడగనీడను
గప్ప వసించిన విధంబు ♦ గదరా సుమతీ. 19

టీ. సుమతీ! ఎప్పుడున్= ఎల్లప్పుడును, తప్పులు= నేరములే,

వెదకెడు=వెదకునట్టి, అప్పురుషునిఁ=(ఆ + పురుషునిఁ)ఆమనుష్యుని, కొల్వఁ గూడదు=సేవింపరాదు, అది=ఆమాట, ఎట్లు=ఏలా, అనఁగఁ=అనఁగా, సప్పంబు=పాముయొక్క, పడగ=పడగయొక్క, నీడను=నీడక్రింద, కప్ప, వసించిన=నివసించినట్టి, విధంబు=రీతి, కదరా—కాదురా!

తా. ఎల్లకాలము తప్పుల నెన్నుచు ఒప్పులను గప్పిపుచ్చునట్టివాని నెప్పుడును సేవింపరాదు. అది కప్ప పాముపడగనీడ నుండుట ఎంత హానికరమో అదియంతహానికరము. కప్పకుపాము పడగక్రిందనున్నప్పుడు ఎప్పటికైయినను చావునిశ్చయము. అట్టులనే తప్పులనేయెన్నునట్టివాని చేతిక్రిందనున్నయెడల ఎప్పటికైన నాతనికి నాశనముగల్గును.

క. ఎప్పుడు సంపద గలుగునో
అప్పుడు బంధువులు వత్తు♦రది యెట్లన్నన్.
దెప్పలుగఁ జెఱువు నిండినఁ
గప్పలు పదివేలుచేరుఁ♦గదరాసుమతీ.　　　20

టీ. సుమతీ! ఎప్పుడు= ఏసమయములో, సంపదలు= ఐశ్వర్యములు, కలుగునో= ప్రాప్తించునో, అప్పడ= ఆనిమిషమందే, బంధువులు= చుట్టాలు, వత్తురు= వచ్చిచేరుదురు, అది, ఎట్లన్నఁ =ఏప్రకారమనఁగా, తెప్పలుగఁ = తెప్పలుదేలునట్లుగ (నిండుగా), చెఱువునిండినఁ = నిండినయెడల, పదివేలు=లెక్కలేని, కప్పలు, చేరుగదరా = చేరునుగదా.

తా. చెఱువున నీరు లేనప్పుడు ఒక్కకప్పయును రాదు. ఒక

వేళ తీసికొనివచ్చినను అచటనుండక లేచిపోవును. చెఱువు నిండ నీరు వచ్చినప్పుడు వేలకొలది కప్పలు తమంత తామే బయలు దేరి వచ్చును. అట్లే సంపదలులేనప్పుడు ఎవ్వడును దగ్గరకైన రాడు. మొగమైనచూడడు. మాటాడడు. ఒకవేళ బలవంతము గామాట్లాడినను ఈసడించుకొని పోవును. సంపత్తులు గలిగినప్పుడు ఎవ్వరిని పిలువనక్కరలేదు. వారితో మాటాడ నక్కరలేదు. తమంతతామేవచ్చి మిక్కిలి ప్రేమచూపింతురు.

క. ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనుల ♦ దోషముసుమ్మీ
పాఱకుమీ రణమందున
మీఱకుమీ గురులయాజ్ఞ ♦ మేదినిసుమతీ. 21

టీ. సుమతీ! మేదినిన్ = భూమియందు, కసుగాయలు = (కసురు + కాయలు) లేతవియైనకాయలు, ఏఱకుమా = కోయకుమా! బంధుజనుల = చుట్టాలను, దూఱకుమా = దూషింపఁబోకుమా! దోషముసుమ్మీ = పాపముగలుగునుసుమా, రణమందునన్ = యుద్ధములోనుండి, పాఱకుమీ = పారిపోకుముమా, గురువుల = పెద్దలయొక్క, యాజ్ఞ = ఉత్తరువును, మీఱకుమీ = అతిక్రమింపఁబోకుమీ.

తా. లేతకాయలనుకోయుటకూడదు. దానివలనలాభములేదు తినుటకు పనికిరావు. ఒగరుగను చేదుగనుఉండును పండవేసిన పండవు. కాబట్టివానిని కోయుటవలన దోషముసంభవించును గాని యింతకంటెలాభములేదు చుట్టాలను నిందించుటకూడదు.

తెల్లవారిలేచినదిమొదలు వారుకంటఁబడుచునేయుందురావిషయ మును ఇతరులతోఁచాటించెదరు. బంధువులనునిందింపవద్దనుటచేత నితరుల నిందించుమనియర్థముగాదు. ఎవ్వరిని నిందించకూడదని యేయర్థము. యుద్ధమునకుభయపడి పారిపోకూడదు. పెద్దలమాటనువిని వారుచెప్పినట్లునడుచుకొనవలయునుగాని వారలలక్ష్యపెట్టక యిష్టానుసారముగా తిరుగుటకూడదు.

క. ఒకయూరికి నొకకరణము
నొకతీర్పరియైనఁ గాక ♦ నొగిఁదఱుచైనం
గకవికలు గాకయుండునె
సకలంబును గొట్టువడక ♦ సహజము సుమతీ. 22

సుమతీ! ఒకయూరికిన్ = ఒకగ్రామమునకు, ఒకకరణమున్ = ఒకకరణమును, ఒకతీర్పరి = ఒక్కతీర్పుఁజెప్పు వాఁడు న్యాయాధిపతి, ఐనఁగాకన్ = అయితేనేగాని, ఒగిన్ = క్రమముగా, తఱుచైనన్ = మిక్కిలియైనయెడల, కకవికలు = తికమకలు, కాక = కాకుండయును, సకలంబును = సమస్తమును, కొట్టువడక = నశింపకయు, ఉండునే = ఉండునా?

తా. ఒకగ్రామమునకు నొకకరణమును ఒకమునసఫుయుండుట తగును. వారియిష్టానుసారముగా గ్రామమునుపరిపాలింతురు అట్లుగాక పెక్కురుకరణములను పెక్కురుమునిసఫులును ఉన్న యెడల నొకరిమాటయొకరికినచ్చక వారిలోవారికికలహములు పుట్టును చిట్టచివరకు ఆపరిపాలనమంతయు నశించును.

క. ఒల్లనిసతి నొల్లనిపతి
నొల్లని చెలికాని విడువ ♦ నొల్లనివాఁడే
గొల్లండు కాక ధరలో
గొల్లండును గొల్లడౌనె ♦ గుణమున సుమతీ. 23

టీ. ఒల్లని = తన్నుప్రేమింపని, సతిన్ = భార్యను, ఒల్లని = తన్నునిష్టపడని, పతిన్ = ప్రభువును, ఒల్లని = తనతో స్నేహము చేయని, చెలికానిన్ = స్నేహితుని, విడువన్ = విడచిపెట్టుటకు, ఒల్లని వాఁడే = ఇష్టపడని వాఁడే, గొల్లండు = గొల్లవాఁడు, కాక = అంతేకాని ధరలో = భూమియందు, గొల్లండును = గొల్లవాఁడును, గుణమున = మంచిగుణములుండుటచేత, గొల్లడు = గొల్లవాఁడగునే? అఁగాకాఁడు.

తా. తన్నుఁజూచిన ప్రేమింపని భార్యను, తనమీఁద నెప్పుడును తప్పులుపట్టుచు తన్ను నిరాకరించెడు ప్రభువును, తన్నుఁజూచి యీసడించుకొని మనసిచ్చి మాట్లాడని స్నేహితుని, విడువక వారికి తనమీఁదప్రేమ లేకపోయినప్పటికి వారిపై తనప్రేమ జూపువాఁడే గొల్లవాఁడు (అనఁగా నెందులకును పనికిరానివాఁడనియర్థము) జాతి మాత్రముచేత గొల్లవాఁడైనప్పటికి మంచి గుణము లున్నయెడల గుణములచేత గొల్లఁడుగాక మంచివాఁడగును.

క. ఓడల బండ్లును వచ్చును
ఓడలు నాబండ్లమీఁద ♦ నొప్పుగ వచ్చున్
ఓడలు బండ్లునువలెనే
వాడంబడుఁ గలిమి లేమి ♦ వసుధను సుమతీ. 24

టీ. సుమతీ! ఓడలఁ = ఓడలమీఁద, బండ్లును వచ్చును ఆబండ్లమీఁద = ఆ బండ్లపై నే, ఓడలుఁ = ఓడలు కూడ, నొప్పుగ = బాగుగ, వచ్చుఁ = వచ్చును. ఓడలుబండ్లునువలెనే = ఓడలుబండ్లమీఁదను, బండ్లు ఓడలమీఁదను వచ్చురీతిగనే, వసుధఁ = భూమియందు, గలిమి = సంపద, లేమి = దారిద్ర్యము, వాడంబడు = వాడబడుచున్నవి.

తా. బండ్లు ఓడలమీఁదను వచ్చును. ఓడలు బండ్లమీఁదను వచ్చును. అట్లే సంపదగలవారికి దారిద్ర్యము వచ్చును. దారిద్ర్యముగలవారికి సంపదలు వచ్చును. అంతియేగాని యెప్పుడును సంపత్తుగలవారికే సంపద, దారిద్ర్యముగలవారికే దారిద్ర్యమును గలుగదు. ఒకొక్కప్పుడు అట్లులకూడ కలుగుచునే యుండును.

క. కసుబలవంతుండైన ను
బుడమిని బ్రాయంపుటాలిఁ ♦ బుట్టినయింటం
దడవుండ నిచ్చెనేనియుఁ
బడుపుఁగ నంగడికిఁ దానె ♦ పంపుట సుమతీ. 25

టీ. సుమతీ! పుడమినిఁ = భూమియందు, కసుఁ = మిక్కిలి, బలవంతుడు = బలముగలవాఁడు లేక బలవంతముగలవాఁడు, ఐనను = అయినప్పటికి (ఎంత తన యత్తవారలు బలవంతముచేసినప్పటికి) ప్రాయంపుటాలిఁ = (ప్రాయంపు + ఆలిఁ) మంచి నడివయసులోనున్న పెండ్లామును, పుట్టినయింటఁ = పుట్టింటియందు, దడవు = చాలకాలము, ఉండనిచ్చెనేనియు = ఉండని

ముతో ధనముగడించుటకు తానె=తనంతతానె, పంపుట=పంపి వేయుట.

తా. అత్తమామలు తన్నెంతబలవంతపెట్టి తనభార్యనుపుట్టినింట నుంచుమని చెప్పినను తనపెండ్లాముసు పడుచుదిగానున్నప్పుడు పంపించగూడదు అట్లుపంపుట తనభార్యను తను చేతులార అంగటిలోబెట్టి అమ్ముటవంటిది.

క. కనకపు సింహాసనమున
శునకముఁ గూర్చుండఁ బెట్టి ♦ శుభలగ్నమునం
దొనరఁగఁ బట్టము గట్టిన
వెనుకటిగుణ మేల మాను ♦ వినురా సుమతీ. 26

టీ. సుమతీ! శునకముఁన్=కుక్కను, కనకపు=బంగారపు, సింహాసనమునన్=(సింహ + ఆసనమునన్) గద్దెపై (రాజులు కూర్చుండు స్థలమున తమ పరాక్రమమునకు గుఱుతుగా సింహపు ఆకారమును చెక్కించుకొందురు గనుక సింహాసనమనగా సింహపు బొమ్మగల పీఠమని యర్థము), కూర్చుండబెట్టి, శుభలగ్నమునన్=మంచి ముహూర్తమున, ఒనరగన్=బాగుగా, పట్టముగట్టినన్=పట్టాభిషేకము చేసినను, ఏల=ఎట్లు, వెనుకటి=పూర్వమున్నట్టు, గుణము=స్వభావమును, మానున్=మానివేయును, వినురా=ఆలకింపుమురా!

తా. కుక్కయొక్క స్వభావము పెంటలవెంటఁ దిరుగుట, పరులగృహములోను దిరిగి వస్తువులను దొంగిలించుట, వారలచేత చచ్చునట్టుదెబ్బలు దినుట మొ. అట్టిదానిని బంగారుసింహా

సనముమీాద గూర్చుండవెట్టి గొప్పరాజ్యమునకు పట్టాభిషేకము చేసినప్పటికి యాకొంచెముసేపుమాత్రమేయచ్చట యెట్లో కష్టము గాగూర్చుండి వెంటనే తన పూర్వపుపనులకై బయలుదేఱును. అట్లే నీచుఁడగు వానిని గొప్పగా గౌరవించినప్పటికి తన గౌరవము ను దలపక తన పూర్వపుగుణమునకు మరలును.

క. కప్పకు నొరగాలైనను
సప్పమునకు రోగమైన ♦ సతితులువైనన్
ముప్పున దరిద్రుఁడైనను
దప్పదు మఱి దుఃఖ మగుట ♦ తథ్యము సుమతీ. 27

సుమతీ! కప్పకున్=మండూకమునకు, ఒరగాలు=(ఒరఁగు + కాలు) ఒరఁగినకాలు అనఁగాకుంటికాలు, ఐనను=అయినయెడల, సప్పమునకున్=పాముసకు, రోగమైన=రోగమువచ్చినయెడల, సతి =భార్య, తులువ=తుంటరిది, ఐనన్=అయినయెడల, ముప్పున= ముసిలితనములో, దరిద్రుఁడైనను=పేదవాఁడైనయెడలను, దుఃఖ ము=విచారము, అగుట=కలుగుట, తప్పదు=అనగాతప్పకకలుగు ను, తథ్యము=ముమ్మాటికిని నిజము.

తా. కప్ప యెచ్చటికివెళ్లినను కాళ్ళతో నెగిరిపోవలయును. అట్టిస్థితిలో ఒకకాలుకుంటిదైనపుడు అది కదలలేకపోవును దాని కాహారముమొదలగునవి సంపాదించుకొనుట యతికష్టము పాము తనశరీరముతో నడచిపోవలెను. అప్పుడుదానికిరోగమువచ్చిన దా నికాహారముపెట్టి నెవరుపోషింతురు ముసలితనములోపేదవాఁడై నయెడలకట్టుగుడ్డకును తినుటకన్నమునులేక యల్లలాడుచుండును.

క. కమలములు నీటఁ బాసిన
కమలాప్తుని రశ్మి సోఁకి ♦ కమలిన భంగిం
దమతమ నెలవులు దప్పినఁ
దమమిత్రులు శత్రులౌట ♦ తథ్యము సుమతీ. 28

సుమతీ! కమలములు=తామరపువ్వులు, నీటన్=నీళ్ళను, పాసినన్=విడచినయెడల, కమలాప్తుని, (కమల + ఆప్తుని)=తామరపువ్వులకు స్నేహితుఁడైన సూర్యునియొక్క, రశ్మి=కిరణము, సోకి=తాకి, కమలిన=వాడిన, భంగిన్=రీతిగా, తమతమనెలవులు=స్వస్థానములను, తప్పిన=విడిచినయెడల, తమమిత్రులు=తమస్నేహితులే, శత్రులు=విరోధులు, ఔట=అగుట, తథ్యము=నిజము.

తా. కమలములకు సూర్యుఁడుస్నేహితుఁడు. ఏలయన సూర్యుఁడు ఉదయింపఁగనే తామరపువ్వులు విచ్చును. చంద్రుఁడుదయింపఁగనే తామరపువ్వులు ముకిసికొనిపోవును. అందువలన సూర్యుఁడు తామరలకు బంధువు చంద్రుఁడు విరోధియగుచుండు. ఈతామరలు నీటిలోనున్నంతసేపు సూర్యుఁడున్నప్పుడు విచ్చుకొనియే యుండును. ఆతామరలను బైటవేసినప్పుడుసూర్యుఁడున్నప్పటికి వాడి ముకిసికొని పోవును. ఇక్కడ తామరపువ్వు తనస్థానమైన నీరి విడిచినంతమాత్రముననే తనకు స్నేహితుఁడైన సూర్యుఁడు విరోధియైనాఁడు. కాబట్టి తమస్థానములనుండి విడిచినంత మాత్రముననే తమస్నేహితులైనను విరోధులగుదురు.

క. కరణము గరణము నమ్మిన
మరణాంతక మౌను గాని ♦ మనలేఁడుసుమీ

కరణము దనసరి కరణము
మఱినమ్మక మర్మమీక ♦ మనవలె సుమతీ. 29

టీ. కరణము=గ్రామకరణము, కరణముఁ=మరియొక కరణమును, నమ్మినఁ=విశ్వసించినయెడల, మరణాంతకమౌను=చచ్చినంతయౌను, కాని=అంతెకాని, మనలేడుసుమీ=బ్రదుకలేడుసుమీ, కరణము=గ్రామకరణము, తనసరికరణముఁ=తనతోసాటికరణమును, మఱిఁ=మరియు, నమ్మక=విశ్వసింపక, మర్మము=గుట్టును, ఈక=తెలుపక, మనవలెన్=బ్రతుకవలెను.

తా. గ్రామవిషయమైన లెక్కలువ్రాయువాఁడు మరియొక గ్రామముయొక్క లెక్కలు వ్రాయువానిని నమ్మకూడదు. కారణమేమనఁగా పూర్వమందొకగ్రామమునకే చాలమంది కరణములుండిరి. ఒకఁడు తనగుట్టు బైటవేసినయెడల రెండవవాఁడు వానిని చెడఁగొట్టును. కాబట్టి కరణము మరియొక కరణమును నమ్మకూడదు..

క. కరణముల ననుసరింపక
విరసంబునఁ దిన్నతిండి ♦ వికటించుఁ జుమీ
యిరుసునఁ గందెనఁ బెట్టక
పరమేశ్వరు బండియైనఁ ♦ బాఱదు సుమతీ. 30

టీ. కరణములను = గ్రామకరణములను, అనుసరింపక = వారల వెనువెంట తిరుగక, విరసంబునఁ = ప్రతికూలురగుటచేత, తిన్నతిండి = తిన్నభోజనము, వికటించుఁ = ఇమడదు,

జూమీ = చూడుమా, ఇరుసునఁ = బండియిరుసునందు, కందెనఁ = మసిని, పెట్టక = ఉంచక, పరమేశ్వరు=ఈశ్వరునియొక్క బండియైన=బండియైనప్పటికి, పాఱదు=నడువదు.

తా. ఎట్లు బండికి తాలువేయకున్న పరమేశ్వరుని బండియైనను నడువదో, అట్లునే గ్రామకరణములచుట్టు ప్రజలు తిరుగుచు వాని నాశ్రయింపకయున్నయెడల తిన్న యన్నమును కూడ ఇమడనీయరు.

క. కరణము సాదై యున్నను
గరి మద ముడిగినను బాము ♦ గఱవకయున్నఁ
ధరఁ దేలు మీఁట కున్నను
గర మరుదగ లెక్కగొనరు ♦ గదరా సుమతి. 31

సుమతీ! ధరఁ=భూమియందు, కరణము=గ్రామకరణము, సాదై=సాధువై, ఉన్నను=ఉండినను, కరి=ఏనుగు, మదము=పొగరును, ఉడిగినను=విడిచిపెట్టినను, పాము=సర్పము, కఱవక, ఉన్నన్=ఉండినను, తేలు, మీఁటకఉన్నఁ=కుట్టకుండినను,కరము=మిక్కిలి అరుదుగఁ=ఆశ్చర్యముగా, లెక్కగొనరు=లక్ష్యపెట్టరు, కదరా=కాదా?

తా. గ్రామకరణముసాధువైనయెడల గ్రామస్థులు వానిని తమవశము చేసికొని వానినియిచ్ఛవచ్చినట్లు ఆడింతురు. కాబట్టి యాతడు కఠినుడుగానేయుండవలెను. ఏనుగునకు మదములేక యణిగియున్నయెడల తత్సమీపమునకుపోయి వాని తొండములాగి తోకలాగి నానావిధములుగనాడింతురు. పాముకఱవలేనిదై నవ్వు

డు పాములవాడు ఆడించిన రీతిగానె త్రినపెట్టుకొని పీఁపునపెట్టుకొని చేతితోఁపట్టుకొని యాడింతురు తేలు కుట్టలేనపుడు దానిని మీఁదనెక్కించుకొనిపోదురు. అందరికిని తమకుండవలసిన ధర్మములు లేకుండిన యెడల ప్రజలు వారినిలక్ష్యబెట్టరు.

క. కవిగాని వానివ్రాఁతయు
నవరసభావములు లేని ♦ నాతుల వలపుం
దవిలి చను పందినేయని
వివిధాయుధ కౌశలంబు ♦ వృధరా సుమతీ. 32

టీ. కవిగానివాని = పండితుఁడు కాని వానియొక్క వ్రాఁతయు = పదరచనయు నవ...వలపు = శృంగారము, హాస్యము కరుణము, వీరము, రౌద్రము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము, అనుతొమ్మిదిరసములు విభావము, అనుభావము, సాత్వికము వ్యభిచారము అను భావముల ఆరసములను ఆ భావములను కాలానుసారముగా మార్చుకొనుచు ప్రియునిసంతోషముఁ చేయని స్త్రీయొక్క ప్రేమయును, తవిలి = తగుల్కొని, చను = పారిపోవుచునుండు,పందిన్ = పందిని, ఏయని = కొట్టని (వానియొక్క) వివిదా...కౌశలంబు వివిధ=అనేకములైన, ఆయుధ=ఖడ్గములయొక్క, కౌశలంబు = నేర్పును, వృధరా = వ్యర్థముగదరా!

తా. పండితుఁడుగానివాఁడు వాక్యరచన చేసినయెడల చెఱకు పిప్పివలె రసహీనమై యసహ్యముగనుండును. చెప్పరాని దోషములుండును. అట్టివానిని చదువుటవలన మంచిజ్ఞానముకూడ

నశించును. పైన చెప్పిన నవరసముల భావములు తెలియని స్త్రీ చెలిమియుగూడ మనోహరము గాకుండును. పందిని కొట్టిన వాడే భటుడందురు. కాన పారిపోవు పందిని కొట్టుటచే తనయొక్క సామర్థ్యము వెల్లడియగును.

క. కాదు సుమీ దుస్సంగతి
పోదు సుమీ కీర్తికాంత ♦ పొందిన పిదపన్
వాదుసుమీ యప్పిచ్చుట
లేదు సుమీ సతులవలపు ♦ లేశము సుమతీ. 33

సుమతీ! దుస్సంగతి=చెడ్డవారలతోస్నేహము, కాదుసుమీ=కూడదుసుమీ, పొందినపిదపన్=సంపాదించినపిమ్మట, కీర్తికాంత=యశస్సుఅనే స్త్రీ, పోదుసుమీ=వెళ్లదుసుమా, అప్పు=ఋణమును ఇచ్చుట, వాదుసుమీ=వివాదముసుమీ, సతికి, వలపు=ప్రేమను లేశము=కొంచెమైనను, లేదుసుమీ=లేదుసుమా?

తా. చెడ్డ వారితో స్నేహముచేయుట తనంతతాను యెఱిగి యుండియే గోతులోపడుటవంటిది. కానవారితోఁ బరిచయమైనను పనికిరాదు. కీర్తిని సంపాదించిన తరువాతపోదు. ఋణమిచ్చుటవలన వడ్డీవచ్చునుగాని తీసికొనినవాఁడు మరల నీయకున్న నిద్దఱికిని పెద్ద తగువగును. స్త్రీ యెంతచక్కగ మాట్లాడినను మనస్సులో పురుషునిపై ప్రేమయుండదు.

క. కారణము లేని నగవును
బేరణమును లేని లేమ ♦ పృథివీస్థలిలోఁ

బూరణము లేని బూరెయు
వీరణములు లేని పెండ్లి ♦ వృథరా సుమతీ. 34

టీ. సుమతీ! కారణము=హేతువు, లేని=లేనట్టి, నగవును=నవ్వును, పేరణమును=ఱవిక, లేనిలేమ=లేని స్త్రీయు, పృథివీస్థలిలో=భూమియందు, పూరణము=బెల్లముగలిపి ముద్దగాచేసిన సెనగపప్పు మొదలగు వానిముద్ద, లేనిబూరెయు= లేనట్టిబూరె యనుపిండివంటయు, వీరణములు= వీరణములనువాద్యములు, లేని పెండ్లి= లేనివివాహమును, వృథరా= వ్యర్థముఅనగా మనోహరముగా నుండవు.

తా. కారణములేకుండ నెప్పుడును నవ్వుచుండుట అసహ్యముగానుండును. స్త్రీకి ఱవికలేనియెడల శరీరములో నొకభాగమేదైన లేనియెడల యెంతయసహ్యముగ నుండునో యంతయసహ్యముగనుండును. బూరెలలో పూరణముపెట్టక వండినయెడల చప్పగానుండును గాని రుచిగానుండవు. పెండ్లి సమయమున నానందముగ వాద్యములు వాయింతురు. అవి లేకున్నయెడల పెండ్లి యనిపించుకొనదు.

క. కులకాంతతోడ నెప్పుడుఁ
గలహింపకు వట్టితప్పు ♦ ఘటియింపకుమీ
కలకంఠికంటఁ గన్నీ
రొలికిన సిరి యింట నుండ ♦ నొల్లదు సుమతీ. 35

టీ. సుమతీ! ఎప్పుడు=ఎప్పుడుగూడ, కులకాంతతోడ=గుణవతియగుభార్యతోడ, కలహింపకు=పోట్లాడకుము, వట్టితప్పు=లేని

పోనితప్పును,ఘటియింపకుమీఁదపై నవేయకుము, కలకంఠి=ఆడు దానియొక్క, కంటఁ=కంటినుండి, కన్నీరు=కన్నీళ్ళు, ఒలికిన=క్రిందపడినయెడల, సిరి=సంపత్తు, ఇంటఁ=ఇంటియందు, ఉండ నొల్లదు = ఉండుటకుగోరదు.

తా. సద్గుణవతియగు తనభార్యతో నెప్పుడునుపోరాడరాదు. లేనిపోనితప్పులను మీఁదపెట్టి యామెను నేడిపింపరాదు. ఆమె కనులనుండి కన్నీళ్ళు క్రిందపడినంతమాత్రముననే సమస్త సంపదలు చిత్తాచిత్తలై పోవును. తనభార్యకునేవిధమైనకష్టములులేక సంతోష ముగానున్నయెడల తనకు సంపత్తులునిల్చును గాని యామె దుఃఖించుచున్నయెడల దారిద్ర్యమే వెంబడించుచుండును.

క. కూరిమిగల దినములలో
నేరము లెన్నఁడును గలుగ నేరవు మఱి యా
కూరిమి విరసంబైనను
నేరములై తోఁచుచుండు నిక్కము సుమతీ. 36

సుమతీ! కూరిమి=స్నేహము కలిగినట్టి, దినములలోఁ=రోజులయందు, నేరములు=దోసములు, ఎన్నఁడును=ఎప్పుడును, కలుగనేరవు=కలుగబోవు, మఱి=మరియు, ఆకూరిమి=ఆస్నేహమే, విరసంబైన=ప్రతికూలమైనయెడల, నేరములై=ఒక్కదోషములై, దోచుచుండు=తోఁచును, నిక్కము=నిజము.

తా. స్నేహముగల్గినరోజులలో తనస్నేహితునియందు నేరము లున్నప్పటికి నవి నేరములుగాఁ దోచవు. ఆ స్నేహముపోయి యిద్దరికినివిరోధము వచ్చినప్పుడు తనవిషయములో నేరముచేయక

పోయినప్పటికి నవి నేరములుగా దోచుచుండుననుట నిజమైన మాట.

క. కొంచెపు నరుసంగతిచే
నంచితనముగఁ గీడు వచ్చు ♦ నది యెట్లన్నన్
గించిత్తు నల్లి కఱచిన
మంచమునకుఁ బెట్లు వచ్చు ♦ మహిలో సుమతీ. 37

టీ. సుమతీ! మహిలో = భూమియందు, కొంచెపునరు = అల్పునియొక్క, సంగతిచేన్ = స్నేహముచేత, అంచితముగన్ = బాగుగా (తప్పక), కీడు = అపాయము, వచ్చున్ = వచ్చును, అది, ఎట్లన్నన్ = ఏవిధమన, కించిత్తు = కొంచెముగా, నల్లి = మత్కుణము, కఱచినన్ = కఱచినయెడల, మంచమునకు = మంచానికి, పెట్లు = దెబ్బలు, (కొట్టుటలు,)వచ్చున్ = గలుగును.

తా. నల్లి కొంచెముగాఁకఱచినపుడు ఆమంచమును ఎండలో వేసి అవిచచ్చిపోవుటకుగాను కొట్టుదురు కాబట్టి ఇందుతప్పునల్లిది గాని మంచమేమిచేసినదిఅయినను దెబ్బలుమంచమునకును తగులుచున్నవి. అటులనే నల్పుని స్నేహముచేయుటచేత తప్పక కీడుమూడును.

క. కొఱగాని కొడుకుపుట్టినఁ
గొఱగామియె కాదు తండ్రి ♦ గుణములుఁ జెఱచుం
జెఱకు తుద వెన్ను పుట్టినఁ
జెఱకునఁ దీపెల్ల జెఱచు ♦ సిద్ధము సుమతీ. 38

టీ. సుమతీ! కొఱకాని = పనికిమాలిన, కొడుకు = కుమా

రుచము, పుట్టినన్ = పుట్టినయెడల, కొఱగామియే = పనికిరాకపో వుటయేకాదు, తండ్రి = తనపితరునియొక్క, గుణములు = మంచి గుణములను, చెఱుచున్ = చెడఁగొట్టును, చెఱకు = చెఱకుగడ యొక్క, తుదన్ = చిట్టచివరయందు, వెన్ను = కంకి, పుట్టినన్ = పుట్టినయెడల, చెఱకునన్ = చెఱకుగడయందలి, తీఁపు = తి య్యఁదనమును, ఎల్లన్ = సమస్తమును, చెఱుచున్ = చెడఁగొ ట్టును.

తా. చెఱకుగడ ఎంతరుచిగానున్నను దానిచిట్టచివర కొంచెము గ కంకపుట్టిన దానిరుచిలేకపోవుటయేగాక యాచెఱుగడలోనుండు రుచి నంతను నశింపజేయునట్లు పనికిమాలినకొడుకు పుట్టినప్పుడు వాఁడు పనికిరాకపోవుటయేగాక తండ్రి గుణములుకూడ చెఱచును.

క. కోమలి విశ్వాసంబును
పాములతో చెలిమి యన్య ♦ భామలవలపున్
వేముల తియ్యదనంబును
భూమీశుల నమ్మికలును ♦ బొంకుర సుమతీ. 39

టీ. కోమలి = స్త్రీయొక్క, విశ్వాసంబును = నమ్మకమును, పాములతో = సర్పములతో, చెలిమి = స్నేహము, యన్యభామ ల = ఇతర స్త్రీలయొక్క, వలపున్ = ప్రేమయు, వేముల = వేప చెట్లయొక్క, తియ్యదనంబును = తీపును, (భూమి + ఈశుల) భూమీశుల = రాజులయొక్క, నమ్మికలు = నమ్ముటలను, బొం కుర = అబద్దముగదరా.

తా. స్త్రీలను నమ్ముట, పాములతో స్నేహముచేయుట, ఇతర స్త్రీలు తనయందు ప్రేమఁజూపుట, వేఁపచెట్టుయందు తియ్యదనముండుట, రాజులను నమ్ముట ఇవియన్నియును అబద్ధములు సుమా.

క. గడనగల మగనిజూచిన
నడుగడుగున మడుగులిడుదు ♦ రతివలుదమలో
గడనుడుగు మగనిజూచిన
నడపీనుగ వచ్చెననుచు ♦ నగుదురు సుమతీ. 40

టి. సుమతీ! అతివలు = ఆడువారు, గడనగల = డబ్బుసంపాదించు, మగనిఁ = భర్తను, చూచినఁ = చూచినయెడల, అడుగడుగున = ప్రతియడుగునకు, మడుఁగులు = బట్టలమడతలను, ఇడుదురు = ఉంతురు, గడన = సంపాదన, ఉడుగు = లేని, మగనిఁ = భర్తను, చూచినఁ = చూచినయెడల, నడపీనుగు = (నడుచు + పీనుగు) నడిచిపీనుగు, వచ్చెఁ = వచ్చెను, అనుచు = అనుకొనుచు, తమలో = తమలోదాము, నగుదురు = నవ్వుకొందురు.

తా. భర్త బాగుగ డబ్బుసంపాదించునట్టివాఁడైనయెడల తమకు చాల నగలు వచ్చుననియు, మంచిచీరలు వచ్చుననియు, తలంపుతో కాలు క్రిందపెట్టగనే కందిపోవునేమోయని బట్టల మడతల పెట్టెదరు. అనగా అంత మర్యాదచేయుదురు, మిక్కిలి కొనియాడుదురు. భర్త డబ్బు సంపాదించలేనివాఁడైనప్పుడు అతనిని చూడగనే పీనుగలాగున వచ్చుచున్నాడని నవ్వుకొందురు.

క. చింతింపకు గడచినపని
కింతులువలతురనినమ్మ ♦ కెంతయుమదిలో
నంతఃపుర కాంతలతో
మంతనములు మానుమిదియె ♦ మతమురసుమతీ. 41

టీ. సుమతీ! కడచిన=అయిపోయిన, పనికిన్=కార్యమునకు, చింతింపకు=విచారింపకుము, ఇంతులు=ఆడువారు, వలతురు=ప్రేమింతురు, అని మదిలో=మనస్సులో, నెంతయు=ఎంతమాత్రము, నమ్మకు=విశ్వసింపకుము, అంతఃపురకాంతలతో=రాణివాసపుస్త్రీలతో, మంతనములు రహస్యసంగతులను, మానుము=మానివేయుము, ఇదియె=ఇదే, మతమురా=ఇష్టమయినదిరా.

తా. అయిపోయిన దానికి విచారింపక ప్రస్తుతము జరుగుచున్న కార్యమునకు విచారింపవలెను. స్త్రీలుతమ్ము ప్రేమింతురని ఎప్పుడును కలలోనైన నమ్మరాదు రాణివాసపుస్త్రీలతో రహస్యములు మాటలాడ గూడదు దానివలన చాలమోసమువచ్చును.

క. చీమలు పెట్టినపుట్టలు
పాముల కిరవైనయట్లు ♦ పామరుడుదగన్
హేమంబు గూడబెట్టిన
భూమీశుల పాలుజేరు ♦ భువిలో సుమతీ. 42

టీ సుమతీ! భువిలో = భూమియందు చీమలు = పిపీలికలు పెట్టిన = సమకూర్చినపుట్టలు, పాములకు = సర్పములకు, ఇరవు = నివాసము ఐనట్లు = అయినరీతిగ పామరుడు = మూఢుడు తగన్=బాగుగా, హేమంబు=బంగారము, కూడబెట్టినన్=ఎవ్వరి

కిని దానధర్మములు చేయక దాచియుంచినయెడల, భూమీశుల పాలుగ=రాజులయొక్క స్వాధీనమున, చేరుగ.

తా. చీమలు తాము బ్రదికినంతకాలమును పనిచేయుచు పుట్టలుకట్టుకొనుచునేయుండును. సరిగా నాచీమలాపుట్టలలోకూడ వసింపవు. అవి పెద్దపుట్ట కట్టుకొనుచుండగనే పాములు వచ్చి చేరును. అంత చీమలు పారిపోవును. మరియొకచోట పుట్టను గట్టువారలకు నట్లే సంభవించుచుండును. కాబట్టి అది శ్రమపడుట యేగాని ఆ పుట్టలో వాసముగానుండి సుఖపడుట సున్న. ఆ రీతిగనే మూఢుడగువాడు డబ్బుకూడబెట్టి, బీదసాదులకు దానధర్మములు చేయక తాననుభవింపక దాచి చివరకు రాజుల వశము చేయును.

క. చుట్టములు గానివారలు
చుట్టములము నీకటంచు ♦ సొంపుదలిర్పన్
నెట్టుకొని యాశ్రయింతురు
గట్టిగ ద్రవ్యంబుపోదు ♦ గదరా సుమతీ. 43

టీ. సుమతీ! గట్టిగన్=ఎక్కుగా, ద్రవ్యంబు=ధనము, కలుగన్=కలుగగా, చుట్టములు=చుట్టాలు, లేనివారలు=లేనివారు, నీకు=చుట్టములము, బంధువులము, అటంచు=అనిచెప్పుచు, సొంపు=పేర్మిమ, తలిర్పన్=ప్రకాశింపగా, నెట్టుకొని=తోసికొని, ఆశ్రయింతురు=వచ్చిచేరుదురు, కదరా?=కదా?

తా. ద్రవ్యములేనప్పుడు బంధువుడైనను మొగమెత్తిచూడడు. ఎందువల్లననగా తానుపెట్టవలసి వచ్చునేమోయని భయము

చేతద్రవ్యము కలిగినప్పుడు చుట్టాలుకానివారుకూడ లేనిపోనిచుట్ట ఱికమునుదెలిపి యెంతయోప్రేమతో వచ్చి ఆశ్రయింతురు.

క. చేతులకు తొడవుదానము
భూతలనాథులకు దొడవు ♦ బొంకమి ధరలో
నీతియె తొడవెవ్వారికి
నాతికి మానంబుదొడవు ♦ నయముగ సుమతీ. 44

టీ. సుమతీ! ధరలో=భూమియందు, చేతులకు=హస్తములకు తొడవు=భూషణము, దానము=దానమే, భూతలనాథులకు=రాజులకు, బొంకమి=అబద్ధమాడకుండుటయే, తొడవు=అలంకారము ఎవ్వరికిన్=అందఱకును, నీతియ=నీతియే, నాతికి=స్త్రీకి, తొడవు =నగ, మానంబు=అభిమానమే?

తా. అడిగినవానికి లేదనక తనశక్తిమించకుండ ధర్మముచేయుచుండుటయే చేతుల కలంకారము. రాజులకు నబద్ధమాడక నిజమునేమాట్లాడుచు నిజముపరిపాలించుట అలంకారము. అందఱకును నీతియే అలంకారము కాని మరియొక అలంకారములో(బనిలేదు. స్త్రీకి నగలలంకారములుగావు. మానము గలిగియుండుటయే యలంకారము.

క. తడవోర్వక నొడలోర్వక
కడువేగం బడచివడిన ♦ కార్యంబగునే
తడవోర్చిన నొడలోర్చిన
జెడిపోయిన కార్యమెల్ల ♦ జేకురు సుమతీ. 45

టీ. సుమతీ! తడవు=ఆలస్యమును, ఓర్వక=సహింపక, ఒడలు=శరీరము, ఓర్వక=సహింపక, కడుఁ=మిక్కి, వేగంబు=వేగముగా, అడిచిపడినఁ=ఎగిరిపడినయెడల, కార్యంబు=పని, అగునే?=అగునా? అనఁగాఁగాదు, తడవు=ఆలస్యము, ఓర్చినఁ=సహించినయెడలను, చెడిపోయిన=పాడైపోయినట్టి, కార్యము=పని, ఎల్లఁ=అంతయును, చేకుఱుఁ=సిద్ధియగును.

తా. తొందరపడుట పనికి లక్షణముకాదు. నెమ్మదిగాఁజేయుటయే పనిచేయువానిలక్షణము. తొందరగఁజేయునప్పుడు ఒకపనిచేయుటకు మఱియొకపని చేయును. మొదటికేమోసమువచ్చును. కాబట్టి పనిచేయఁబూనినపుడు నెమ్మదిగా శ్రద్ధతోఁజేయవలెను. తరువాత నేపనికైనను శరీరమును కష్టపెట్టి పనిచేయవలెను. ఇట్లు చేసినయెడల చెడిపోయిన పనికూడ బాగుపడును.

క. తనకోపమె తనశత్రువు
తనశాంతమె తనకురక్ష ♦ దయచుట్టంబౌ
తనసంతోషమె స్వర్గము
తనదుఃఖమె నరకమండ్రు ♦ తథ్యము సుమతీ. 46

టీ. తనకోపమె=తనకుగలకోపమే, తనశత్రువు=తనకువిరోధి, తనశాంతమె=తనయొక్కశాంతమే, తనకురక్ష=తన్ను కాపాడునది, దయ=తనయొక్కదయయే, చుట్టంబు=బంధువు, ఔను=అగును, తనసంతోషమె=తనయొక్కయానందమే, స్వర్గము=స్వర్గలోకము, తనదుఃఖము= తనయొక్కవిచారమే, నరకము=నరకలోకము అండ్రు=అందురు, తథ్యము=సత్యము.

తా. ఒకానొక మనుజునకు విరోధియున్న యెడల నా మనుజుడు విరోధి కీడుచేయుననుతలంపుతో వానిని చంపుటకుఁ బ్రయత్నించుచుండును. అట్టులనే కోపమనునదియే గొప్పవిరోధి. అది యెప్పుడప్పుడు కీడు చేయుచుండును. కాబట్టి దానిని రూపుమాపవలయును. అనగా కోపమును అణచివేయవలెను. తన్నురక్షించువానియందు ప్రేమగలిగి మిక్కిలి జాగరూకుఁడై ప్రవర్తింపవలెను. శాంతముకూడ మనుష్యుని కాపాడునది. ఒకరివలన కీడు గలుగనీయదు. ప్రతివానియందును దయగలిగియున్న యెడల నల్లురును బంధువులవలె ఆదరింతురు. తన యానందము స్వర్గము వంటిది. తన దుఃఖము నరకమువంటిది యందురు.

క. తనయూరి తపసితనమును
దనపుత్త్రుని విద్యపెంపు ♦ దనసతిరూపున్
తనపెరటి చెట్టుమందును
మనసున వర్ణింపరెట్టి ♦ మనుజులు సుమతీ. 47

టీ. ఎట్టి = ఎటువంటి, మనుజులున్ = మనుష్యులును, తనయూరి=తనగ్రామముయొక్క, తపసితనమును=తపోనిష్ఠయును, తనపుత్త్రుని = తనకొడుకుయొక్క, విద్యపెంపు=చదువరితనమును తనసతి=తనభార్యయొక్క, రూపున్=అందమును, తనపెరటి = తనదొడ్డియందలి, చెట్టుమందును = చెట్టుయొక్కమందును, మనసునన్=మనస్సులో, వర్ణింపరు=మెచ్చుకొనరు.

తా. ఎంతగొప్పవానికిని తన గ్రామమందు గౌరవముండదు. ఎందువలనన ఆ గ్రామమందుండువారందును తన్ను మొదలనుం

డియు నెఱిఁగియేయుందురు. కనుక తన యూరిలో తాను గొప్ప తపోనిష్ఠనుబూని గొప్పవాఁడైనను గ్రామమందుండువారు మెచ్చుకొనరు. తన కుమారుఁడు ఎంత చదివినను తండ్రి కొడుకున కేమియురాదనియు వట్టిమొద్దనియు చెప్పుచుండునుగాని మెచ్చుకొనడు. తన కుమారుని గొప్పవాఁడని మెచ్చుకొనినయెడల కుమారునకు గర్వముకలిగి తండ్రిని తక్కువగాఁచూచును. తన భార్యయెంతయందకత్తెయైనను భర్తమెచ్చుకొనినయెడల తన్నుజూచి యందకాఁడు కాఁడని నవ్వునేమోయని మెచ్చుకొనఁడు. అపరూపముగా కానబడు వస్తువునందు గౌరవమున్నట్లుగా మామూలుగదొరకువస్తువుయందు గౌరవముండదు కనుక తనదొడ్డిలో మందుచెట్టున్నయెడల దానియందు గౌరవముండదు.

క. తనకలిమిః యింద్రభోగము
తనదుఃఖమె స్వర్గలోక ♦ దారిద్ర్యంబుఁ
తనచావు జలప్రళయము
తనవలచిన యదియెరంభ ♦ తథ్యము సుమతీ. 48

టీ. సుమతీ! తనకలిమి=తనయొక్క సంపదయే, ఇంద్ర భోగము=ఇంద్రునియొక్క భోగమువంటిది, తనలేమియె=తన కేమియు లేకపోవుటయే, సర్వ లోక దారిద్ర్యంబుఁ, సర్వ=సమస్తమైన, లోక=జనులయొక్క, దారిద్ర్యంబుఁ=పేదఱికము, తనచావు=తనయొక్క మరణమే, జలప్రళయము=ప్రళయకాలమందలినీరు తన వలచినయదియె=తాను మోహించినదే, రంభ=రంభయను దేవతాస్త్రీ. తథ్యము=ఇదినిజము.

తా. తాను కలిమిగలవాడై నపుడు తానుబొందు భోగములు లోకములో నెవ్వరు అనుభవించుటలేదనియు, ఇంద్రునితో సమానముగా తానుభోగించుచున్నాడననియుతలంచును. తనకుదారిద్ర్యమువచ్చినప్పుడు లోకములోనుండు జనులందఱకు దరిద్రమేయనియు తానొక్కడేకాడనియు యనుకొనును. తనకు మరణముగలిగినప్పుడు, ప్రళయము వచ్చినప్పుడు జగత్తంతయు నెట్లునశించునో అట్లునశించుననియు తలంచును. తాను ప్రేమించునట్టిస్త్రీ యెట్టి కురూపియైననుదానిని రంభవలె తలంచును.

క. తనవారు లేనిచోటను
చనువించుక లేనిచోట ♦ జగడముచోటన్
అనుమాన మైనచోటను
మనుజునకును నిలువదగదు ♦ మహిలో సుమతీ. 49

టీ. సుమతీ! మహిలోన్=భూమియందు, తనవారు=తనకు సంబంధించినవారు, లేనిచోటను=లేనట్టిస్థలమందును, ఇంచుక = కొంచెమైన, చనువు = పరిచయము, లేనిచోటను = లేనిస్థలమందును, జగడముచోటన్ = ఎప్పుడు పోట్లాడుకొనుచోటను, అనుమానమైనచోటను = తనపై అనుమానపడుచోటను, మనుజునకు= మనుష్యునకు, నిలువన్ = నిలిచియుండుటకు, తగదు = కూడదు.

తా. తనకు కావలసిన బంధువులులేనిస్థలమున నిల్వరాదు. ఎందువలనయన తాను పొరుగూర కావలసినవారు లేనిచోట నున్నప్పుడు తన కేదియైన వ్యాధివచ్చినయెడల నితరులుదోడ్పడరు తనకుకావలసిన వారున్న యెడల కావలసినమందులుచేసి [illegible]

చేయుదురు. తనకుచనువులేనిచోట నున్నయెడల నెవ్వరుమాట్లాడరు. తానుమూగవానివలె కూర్చుండవలెను. తాను పరిచయముగలవారితోగలసి మాట్లాడునప్పుడు ఆనందముగానుండును. చనువులేనిచోట తనతో మాటలాడువారుండరుగనుక మనస్సునకానందముగలుగదు. ఎప్పుడునుపోట్లాడు చోటనుగూడ తనమనస్సునకానందముకలుగదు. అచ్చట నివసింపరాదు. తనపై అనుమానముపడుచోట తప్పకనెప్పటికైనను కీడువచ్చునుగాననచ్చటనుండదగదు.

క. తమలము సేయనినోరును
(విమతులతో జెలిమిచేసి ♦ వెతబడు తెలివిన్)
గమలములులేని కొలనును
హిమధాముడు లేనిరాత్రి ♦ హీనముసుమతీ. 50

టీ. సుమతీ! తమలము = తాంబూలము, సేయని = వేసుకొనని, నోరును = ముఖమును, విమతులతో = దుష్టులతో, చెలిమిచేసి = స్నేహముచేసి, వెతంబడు = దుఃఖపడువాని, తెలివిన్ = జ్ఞానమును, కమలములు = తామరపువ్వులు, లేనికొలంకును = లేనిచెఱువు, హిమధాముండు = చంద్రుడు, లేనిరాత్రియు హీనము = వ్యర్థము?

తా. తాంబూలము వేయుటవలన నోరు చెడువాసనపోయి మంచివాసనగలిగియుండును. కాబట్టి తాంబూలము వేయనివాని నోరు అసహ్యముగానుండును. దుష్టులతో సహవాసముచేయుటవలన మొదట సుఖముగా కానబడినను చివరకు దుఃఖము గలిగి అయ్యో ఎందుకు చెడవారితో స్నేహముచేసితినోయని యేడు

తా. తాను కలిమిగలవాడైనపుడు తానుబొందు భోగములు లోకములో నెవ్వరు అనుభవించుటలేదనియు, ఇంద్రునితో సమానముగా తానుభోగించుచున్నాడననియుతలంచును. తనకుదారిద్ర్యమువచ్చినప్పుడు లోకములోనుండు జనులందఱకు దరిద్రమేయనియు తానొక్కడేకాఁడనియు యనుకొనును. తనకు మరణముగలిగినప్పుడు, ప్రళయము వచ్చినప్పుడు జగత్తంతయు నెట్లునశించునో అట్లునశించుననియు తలంచును. తాను ప్రేమించునట్టిస్త్రీ యెట్టి కురూపియైననుదానిని రంభవలె తలంచును.

క. తనవారు లేనిచోటను
చనువించుక లేనిచోట ♦ జగడముచోటన్
అనుమాన మైనచోటను
మనుజునకును నిలువదగదు ♦ మహిలో సుమతీ. 49

టీ. సుమతీ! మహిలోన్=భూమియందు, తనవారు=తనకు సంబంధించినవారు, లేనిచోటను=లేనట్టిస్థలమందును, ఇంచుక = కొంచెమైన, చనువు = పరిచయము, లేనిచోటను = లేనిస్థలమందును, జగడముచోటన్ = ఎప్పుడు పోట్లాడుకొనుచోటను, అనుమానమైనచోటను = తన్నపై అనుమానపడుచోటను,మనుజునకు= మనుష్యునకు, నిలువన్ = నిలిచియుండుటకు, తగదు = కూడదు.

తా. తనకు కావలసిన బంధువులులేనిస్థలమున నిల్వరాదు. ఎందువలనయన తాను పొరుగూర కావలసినవారు లేనిచోట నున్నప్పుడు తన కేదియైన వ్యాధివచ్చినయెడల నితరులుదోడ్పడరు తనకుకావలసిన వారున్నయెడల కావలసినమందులువేసిసహాయము

చేయుదురు. తనకుచనువులేనిచోట నున్నయెడల నెవ్వరుమాట్లాడరు. తానుమూగవానివలె కూర్చుండవలెను. తాను పరిచయము గలవారితోగలసి మాట్లాడుచున్నచో ఆనందముగానుండును. చనువులేనిచోట తనతో మాటలాడువారుండరుగనుక మనస్సునకానందముగలుగదు. ఎప్పుడునుపోట్లాడుచోటనుగూడ తనమనస్సునకానందముకలుగదు. అచ్చట నివసింపరాదు. తనపై అనుమానముపడు చోట తప్పకనెప్పటికైనను కీడువచ్చునుగాననచ్చటనుండవగదు.

క. తమలము సేయనినోరును
(విమతులతో జెలిమిచేసి ♦ వెతబడు తెలివిన్)
గమలములు లేని కొలనును
హిమధాముడు లేనిరాత్రి ♦ హీనము సుమతీ. 50

టీ. సుమతీ! తమలము = తాంబూలము, సేయని = వేసుకొనని, నోరును = ముఖమును, విమతులతో = దుష్టులతో, చెలిమిచేసి = స్నేహముచేసి, వెతబడు = దుఃఖపడువాని, తెలివిన్ = జ్ఞానమును, కమలములు = తామరపువ్వులు, లేనికొలనును = లేనిచెఱువు, హిమధాముడు = చంద్రుడు, లేనిరాత్రియు హీనము = వ్యర్థము.

తా. తాంబూలము వేయుటవలన నోరు చెడువాసనపోయి మంచివాసనగలిగియుండును. కాబట్టి తాంబూలము వేయనివాని నోరు అసహ్యముగానుండును. దుష్టులతో సహవాసముచేయుటవలన మొదట సుఖముగా కానబడినను చివరకు దుఃఖము గలిగి అయ్యో ఎందులకు చెడ్డవారితో స్నేహముచేసితినోయని యేడ్చు

నో అట్టివాని తెల్వితేటలు వ్యర్థము. తామరపువ్వులుగల చెఱువు చూచుటకు మిక్కిలి యందముగ నుండును. అదియును గాక చెఱువులో మురికి యుండనీయదు. తామరపువ్వులయొక్క వాసన చెఱువునందంతటను వ్యాపించి నీరు మంచివాసనగలిగి యుండును. త్రాగుటకు చాలబాగుగనుండును. చంద్రుడులేని రాత్రి చీకటిగలిగి యచ్చటికి పోవుటకు వీలులేక భయముపుట్టించుచుండును.

క. తలనుండు విషముఫణికిని
వెలయంగా తోకనుండు ♦ వృశ్చికమునకున్
దలదోక యనకనుండును
ఖలునకు నిలువెల్లవిషము ♦ గదరా సుమతీ. 51

టీ. ఫణికిన్=పామునకు, విషము=విసము, తలన్=తలయందు, ఉండు=ఉండును, వృశ్చికమునకున్=తేలునకు, తోఁకన్=తోకయందు, విషము, వెలయంగా=ప్రకాశింపఁగా, ఉండు=ఉండును తలఁతోకయనక=తలయందు తోఁకయందు అను నియమములేక ఖలునకు=చెడ్డవానికి, నిలువెల్లన్=నిలువంతయు, విషము=విసము కదరా=ఉండునుకదా!

తా. పామునకు విషము తలయందుండును, తేలునకు తోక యగు కొండెయందుండును. చెడ్డవానికి తలయని తోకయని యొక నియమములేకుండ కాళ్ళుమొదలుకొని తలవరకు నిలువున విషముండును.

క. తలపొడుగు ధనముఁ బోసిన
వెలయాలికి నిజములేదు ♦ వివరింపంగా
తలదడివి బాసఁజేసిన
వెలయాలిని నమ్మరాదు ♦ వినరా సుమతీ. 52

టీ. సుమతీ! తలపొడుగు=తలయెత్తు, ధనము౯=డబ్బును, పోసిన౯=ఇచ్చినను, వెలయాలికి=భోగముదానికి, నిజములేదు=నిజమనుమాట లేదు, వివరింపంగా౯=విచారింపగా, తల౯=శిరస్సు తడివి=తాఁకి, బాసఁజేసిన౯, ఒట్టుపెట్టుకొనినను, వెలయాలిని=భోగముదానిని, నమ్మరాదు=విశ్వసింపరాదు, వినరా=ఈ మాట వినుమా.

తా. భోగముదానిని నమ్మరాదు. దానికి తలయెత్తు డబ్బు పోసినప్పటికి అబద్ధము మాట్లాడునేగాని నిజముమాట్లాడదు. అది నెత్తిపై చేయిబెట్టి "నీతోడు" అని యొట్టుపెట్టుకొనినను నమ్మరాదు.

క. తలమాసిన నొలుమాసిన
వలువలుమాసినను బ్రాణ ♦ వల్లభునైనన్
గులకాంతలైన రోతురు
తిలకింపఁగ భూమిలోన ♦ దిరముగ సుమతీ. 53

టీ. సుమతీ! తలమాసిన౯=నెత్తిమాసినను, ఒలుమాసిన౯=శరీరముమాసినను, వలువలు=బట్టలు, మాసినను=మాసినప్పటికి, ప్రాణవల్లభునైన౯=తనభర్తనైనను, కులకాంతలు=మంచిగుణములుగల యిల్లాండ్రు, ఐన౯=ఐనప్పటికి, రోతురు=రోయుదురు,

తిలకింపఁగన్=విచారణసేయఁగ, భూమిలోనన్ = భూమియందు, ఇది=ఈమాట, తిరము=స్థిరము.

తా. తలమాసినయెడల చెమటలుగారుచు నసహ్యముగా నుండును. ఒడలు మాసినయెడల వాసనగొట్టుచు మంటితో దులతూగుచుండును బట్టలుమాసినప్పుడు, తమభార్యలైనను భర్తలైనప్పటికి అసహ్యపడుదురు. ఈ మాట ముమ్మాటికి నిజము.

క. తానను భవించునర్థము
మానవపతి జేరుకొంత ♦ మరిభూగతమౌ
కానల నీఁగలుగూర్చిన
తేనియయొరు జేరునట్లు ♦ తిరముగ సుమతీ. 54

టీ. సుమతీ! కానలన్=అడవులయందు, ఈఁగలు=మక్షికములు, కూర్చిన=సమకూర్చిన, తేనియ=తేనె, ఒరున్=ఇతరుని తిరముగ=స్థిరముగ, చేరునట్లు=చేరెడువిధముగా, తాన్=తాను, అనుభవింపని=ఉపయోగముచేసికొనని, అర్థము=ధనము, మానవపతిన్=రాజును, కొంతచేరు=కొంచెముగా చేరును, కొంత, మరిన్=మరియు, భూగతమౌ=భూమిపాలగును.

తా. అడవిలో తేనెటీగలు తేనె తెచ్చి ముందెప్పుడో త్రాగవలెనని యాశతో కూడబెట్టుకొనును. దాని నెవరైనను తీసికొనిపోవుదురు. కొంత భూమిమీద నొలికిపోవును. అట్లులనే పురుషుడు ధనమునుకూడ ముందెప్పుడో అనుభవింపవలెనని యాశతో దాచును. దానినే రాజుగైకొనును. కొంతభూమిపాలగును.

క. దగ్గిర కొండెముసెప్పెడు
ప్రగ్గడపలుకులకురాజు ♦ ప్రియుడై మరితా
నెగ్గుప్రజ కాచరించుట
బొగ్గులకై కల్పతరువు ♦ బొడచుట సుమతీ. 55

టీ. సుమతీ! రాజు, దగ్గరన్ = తనయొక్కసమీపమున, కొండెము = చాడీని, చెప్పెడు = చెప్పునట్టి, ప్రగ్గడ = మంత్రియొక్క పలుకులకు = మాటలకు, ప్రియుడై = ప్రియముగలవాడై, మరిన్ = మరియు, తాన్ = తాను, ప్రజకు = జనులకు, ఎగ్గు = కీడును ఆచరించుట = చేయుట, కల్పతరువున్ = కల్పవృక్షమును, (అనగా కోరిన కోరికెల నిచ్చునట్టి దేవతల చెట్టు), బొగ్గులకై = బొగ్గులకొరకు, పొడుచుట = నరకుటవంటిది.

తా. రాజు తనమంత్రి యిరుగుపొరుగువాళ్ళమీాదచెప్పు చాడీలను నమ్మి చక్కగా విచారించక చాడీలు చెప్పబడినవారిని దండించినయెడల బొగ్గులనిమిత్తం కల్పవృక్షమును చంపుటవంటిది.

క. ధనపతి సఖుడై యుండిన
నెరయంగా శివుడుభిక్ష ♦ మెత్తగవలసెన్
తనవారి కెంతగలిగిన
తనభాగ్యమె తనకుగాక ♦ తథ్యము సుమతీ. 56

టీ. ధనపతి = ధనమునకు ప్రభువైన కుబేరుడు, సఖుడై = స్నేహితుడై, ఎనయంగన్ = పొందగా, ఉండియు = ఉన్నప్పటికి, శివుడు = ఈశ్వరుడు, భిక్షమెత్తగవలసెన్ = బిచ్చమెత్తవలసివచ్చెను, తనవారికి = తన బంధువులగువారికి, ఎంతకలిగినన్ =

ఎంతసంపత్తు ఉన్నప్పటికి, తనకు తనభాగ్యమే = తనకు తనసంప త్తే గాక హెచ్చురాదు.

తా. ధనవంతుఁడైన కుబేరుఁడు తనకెంతస్నేహితుఁడైనను శివుఁడు భిక్షమెత్తుకొనవలసివచ్చెను. గనుక తనకుగావలసిన బంధువులు స్నేహితులు మొదలగువారు యెంతధనికులైనను తనభాగ్యమే తనకువచ్చునుగాని యితరభాగ్యము తనకురాదు.

క. ధీరులకు జేయుమేలది
సారంబగు నారికేళ ♦ సలిలముభంగిన్
గౌరవమున మరిమీఁదట
భూరిసుఖావహముసగును ♦ భువిలో సుమతీ. 57

టీ. సుమతీ! భువిలో = భూమియందు, ధీరులను = మంచివారికి, చేయు = చేయునట్టి, మేలు = ఉపకారము, అది = సారంబగు = రుచిగలిగిన, = నారికేళ = కొబ్బరిచెట్టుయొక్క, సలిలముభంగిన్ = నీటిరీతిగా, గౌరవమును = గొప్పదనమును, మరిన్ = మరియు, మీఁదటన్ = తరువాత, భూరి = మిక్కిలి, సుఖావహమున్ = సుఖముకలిగించునదియును, అగున్ = అగును.

తా. కొబ్బరిచెట్టునకు నీరుపోసి పెంచినయెడల అదిపెద్దదైన వ్వుఁడు తిరిగి తియ్యని నీరుగల ఫలములనొసగును. అటులనే మంచివారికి జేసినఉపకారము సుఖమునుకలిగించును.

క. నడవకుమీ తెరువొక్కటఁ
కుడువకుమీ శత్రునింట ♦ కూరిమితోడన్

ముసుపకుమీ పరధనముల
నుసువకుమీయొరులమనసు ♦ నొవ్వఁగ సుమతీ. 58

టీ. సుమతీ! ఒక్కఁటఁ = ఒక్కఁడవై, దెరువు = దారి యందు, నడవకుమీ = నడవఁబోకుము, శత్రుఁ = విరోధియొక్కగృహమున, కూరిమితోడఁ = ప్రేమతోనైనను, గుడవకుమీ = భుజింపకుము. పరధనములఁ = ఇతరులద్రవ్యమును, ముసువకుమీ = మూటలుకట్టబోకుము, ఒరుల = యితరులయొక్క, మనసు = మనస్సు, నొవ్వఁగ = కష్టపడునట్లుగా, నసువకుమీ = పలుకకుమీ.

తా. దారియం దొంటెరిగా నడవరాదు. విరోధియింట మిక్కిలి ప్రేమతో భోజనము చేసినప్పటికి చెఱుపుగల్గును. ఇతరులద్రవ్యమును మట్టిపెల్లతో సమానముగ జూడవలయునుగాని దాని కాసించి యాధనమును తాను మూట గట్టుకొనరాదు. ఇతరులమనస్సు కష్టపడునట్లు తిరుగఁగూటదు. అందఱిమనస్సును ఆనందపఱుచుచుఁ దిరుగవలయును.

క. నమ్మకు సుంకరిజూదరి
నమ్మకుమగసాలవాని ♦ నటువెలయాలిఁ
నమ్మకు మంగడివానిని
నమ్మకుమీ వామహస్తు ♦ నవనిని సుమతీ. 59

టీ. సుమతీ! అవనిని = భూమియందు, సుంకరి = పన్నువసూలుచేయువాన్నిని, నమ్మకు = నమ్మకుము, జూదరి = జూదమాడువాని, నమ్మకు = విశ్వసింపకుము, అగసాలివానిఁ = కంసాలివా

నిని, నమ్మకు= నమ్మకుము, అటు= అట్లే, వెలయాలు= భోగముదానిని, నమ్మకుము= విశ్వసింపకుము, అంగడివానిని= వర్తకుని (కోమటిని) నమ్మకుమీ= నమ్మబోకుము, నామహస్త= ఎడమచేతితోవ్రాత మొదలగు, పనులుచేయువానిని, నమ్మకుము= విశ్వసింపకుము.

తా. పన్నువసూలుచేయువానిని. జూదమాడువానిని కంసాలివానిని భోగముదానిని కోమటినినమ్మకుము. వీరందఱు స్వలాభముసు గోరువారు.

క. నయమున బాలుంద్రావరు
భయమునను విషమ్మునైన ♦ భక్షింతురుగా
నయమెంతొ దోసకారియొ
భయమేజూపంగవలయు ♦ బాగుగ సుమతీ. 60

టీ. సుమతీ! నయమునఁ= మంచితనముచేత, పాలుఁ= పాలుసుకూడ, త్రావరు= పానముసేయరు, భయమునను= భయముచేత, విషమ్మునైనను= విషమైనను, భక్షింతురుగా= తిందురుగదా, నయము= మంచితనము, ఎంతదోసకారియొ= ఎంతదోసముచేయునదియోగదా, బాగుగ= మేలుగా, భయమే, చూపంగవలయు= చూపవలయును.

తా. మంచితనముచేత చెప్పిన పాలుత్రాగనివారు భయముచేత విషమైనత్రాగుదురు. కాబట్టి మంచితనముచేత సాధింపరాని పనులను భయముచేత సాధింపవచ్చును.

క. నరపతులుమేరదప్పిన
తిరమొప్పగ విధవయింటఁ ♦ దీర్పరియైనన్
గరణమువైదికుఁడైనను
మరణాంతకమౌనుగాని ♦ మాసదు సుమతీ. 61

టీ. సుమతీ! నరపతులు = రాజులు, మేరన్ = హద్దును, తప్పినన్ = తప్పినయెడల, విధవ, ఇంటన్ = ఇంటియందు, తిరమొప్పగ = స్థిరముగా, నెల్లకాలమును, తీర్పరి = తీర్పు చెప్పునది, ఐనన్ = అయినను, వైదికుడు = వైదికాచారసంవర్తిగలవాడు, కరణమైనను = గ్రామకరణమైనయెడల, మరణాంతకము = చావు, ఔనుగాని = అగునుగాని మానదు.

తా. రాజులు తామేమార్గమున నడవవలయునో ఆహద్దును తప్పి సంచరింపరాదు. ఇంటికిపెత్తనము చేయునది విధవకూడదు. కరణము వైదికుండై యున్నయెడలను తప్పక చావుకలుగును. అనగా చావంత కష్టము కలుగును.

క. నవరసభావాలంకృత
కవితాగోష్ఠియును మధుర ♦ గానంబునుదా
నవివేకి కెంతజెప్పిన
జెవిటికి సంకూదినట్లు ♦ సిద్ధము సుమతీ. 62

టీ. సుమతీ! నవ...ష్ఠియును, నవరస = శౄంగారాదిరసములచేతను, భావ = భావములచేతను, అలంకృత = అలంకరింపఁబడిన, కవితా = కవిత్వముయొక్క, గోష్ఠియును = ప్రసంగములను, మధుర = తీయని, గానంబును = సంగీతములును, తాన్ = తాను, అవివేకి = తెలివితక్కువ

వానికి, ఎంతఁ=ఎంతగా, చెప్పినఁ=చెప్పినప్పటికి, చెవిటికిఁ=చెవిటివానికి, సంకు=శంఖమును, ఊదినట్లు=ఊదినరీతిగానుండును.

తా. చెవిటివాని చెవియొద్ద శంఖమూదిన విధముగా తొమ్మిది రసములు నాలుగుభావములతో నొప్పుచున్న కవిత్వ సంగతులు మనోహరమైన సంగీతములును తెలితక్కువవానివద్ద యెంతచెప్పినను నిరర్థకములు.

క. నవ్వకుమీ సభలోపల
నవ్వకుమీ తల్లిదండ్రి ♦ నాథులతోడన్
నవ్వకుమీ పరసతితో
నవ్వకుమీ విప్రవరుల ♦ నయముగ సుమతీ. 63

టీ. సుమతీ! సభలోపల=సభయందు, నవ్వకుమీ=నవ్వబోకుము, తల్లి=తల్లితోను, తండ్రి=తండ్రితోను, నాథులతోడన్=పెద్దలగునధికారులతోను, నవ్వకుమీ=నవ్వఁబోకుము, పరసతితో=ఇతర స్త్రీతో, నవ్వకుమీ=నవ్వబోకుమీ, విప్రవరుల=బ్రాహ్మణులను, నవ్వకుమీ=నవ్వకుము.

తా. సభలలోఁ గూర్చుండినపుడును తల్లి తండ్రులతోడను అధికారులతోడను పెద్దలతోడను ఇతర స్త్రీలతోడను బ్రాహ్మణులతోడను నవ్వరాదు.

క. నీరే ప్రాణాధారము
నోరే రస భరితమైన ♦ నుడువుల కెల్లం
నారే నరులకు రత్నము
చీరే శృంగారమండ్రు ♦ సిద్ధము సుమతీ. 64

టీ. సుమతీ! నీరే=ఉదకమే, (ప్రాణాధారము=ప్రాణ + ఆధారము) ప్రాణమునకుఆధారము, నోరే=ముఖమే, రసభరితమైన=రసముట్లలిగిన, నునువులకెల్లన్=అన్నమాటలకు(ఆధారము,) నారే=ఆఁడుదియే, నరులకు=మగవారికి, రత్నము=రత్నమువంటిది, చీరే=బట్టయే, శృంగారము=అలంకారము, అండ్రు=అందురు, సిద్ధము=నిజము.

తా. ప్రాణము నిలుచుట కాధారము నీరు. రసవంతమైనమాటలకు నోరేఆధారము. ఆఁడుదియే మగవారికి రత్నమువంటిది. బట్ట ధరించుటయే యొక యలంకారము.

క. పగవలదెవ్వరి తోడను
వగవంగావలదు లేమి ♦ వచ్చినపిదపన్
దెగనాడ వలదుసభలను
మగువకు మనసియ్యవలదు ♦ మహిలో సుమతీ 65

టీ. సుమతీ! ఎవ్వరితోడను=ఎట్టివానితోడను, పగవలదు=విరోధమువద్దు, లేమి=దారిద్ర్యము, వచ్చినపిదపన్=వచ్చినతర్వాత, వగవంగావలదు=విచారించవద్దు, సభలన్ = సభలందు, తెగన్=ఖండితముగా, ఆడవలదు=మాట్లాడవద్దు, మగువకు=ఆఁడుదానికి, మనసు=మనస్సును, ఇయ్యవలదు=ఈయవద్దు.

తా. ఎట్టివారితోడను విరోధము కూడదు. సంపత్తు గలిగినప్పుడు సంతోషించి, దారిద్ర్యము గలిగినప్పుడు దుఃఖింపరాదు. సభలలో ఖండితముగా మాటాడరాదు. ఆఁడుదానికి మనస్సు ఇయ్యరాదు.

క. పతికడకుఁ దన్ను గూర్చిన
సతికడకును వేల్పుకడకు ♦ సద్గురుకడకున్
సుతుకడకు రిత్తచేతుల
మతిమంతులు చనరునీతి ♦ మార్గము సుమతీ. 66

టీ. సుమతీ! మతిమంతులు=మంచిజ్ఞానముగలవారు, పతికడకున్=ప్రభువుదగ్గఱకు, తన్ను గూర్చిన=తన్ను ప్రేమించిన, సతికడకున్=ఆడుదానివద్దకును, వేల్పుకడకున్=దేవునిదగ్గరకును, సద్గురుకడకున్=పెద్దవారలదగ్గఱకును, సుతుకడకున్=కొడుకుదగ్గఱకును, రిత్తచేతులన్=వట్టిచేతులతో, చనరు=పోరు, నీతిమార్గము=ఇది మంచినీతి సుమా.

తా. వివేకముగలవారు ప్రభువువద్దకు వెళ్ళునప్పుడును, తన భార్యవద్దకు వెళ్ళునప్పుడు, దేవునిదగ్గఱకు పోవునప్పుడును, పెద్ద వారలవద్దకు వెళ్ళునప్పుడును, కొడుకుదగ్గఱకు వెళ్ళునప్పుడును, వట్టిచేతులతో పోరు. అట్లుపోకుండుట నీతిసుమా. పుష్పమో, ఫలమో చేతగొనిపోవలయును.

క. పనిసేయు నెడల దాసియు
ననుభవమున రంభ మంత్రి ♦ యాలోచనలన్
దనభుక్తి యెడల దల్లియు
ననఁదనకుల కాంతయుండ ♦ నగురా సుమతీ. 67

టీ. సుమతీ! కులకాంత=మంచియిల్లాలు, పనిసేయునెడల=ఇంటిపనులుచేయునప్పుడు, దాసియు=దాసిదానివలెను, అనుభవమున=భోగమున, రంభ=రంభయు, ఆలోచనలన్=ఆలోచనలు

చెప్పునప్పుడు, మంత్రి=మంత్రియు, తన భుక్తియెడల=తనకు భోజనము పెట్టు సమయములో, తల్లియు=తల్లి, అనఁగ=అనునట్లుగా, ఉండనగురా=ఉండతగునుసుమా.

తా. మంచిదైన యిల్లాలు, ఇంటిపనులు చేయుసమయమున దాసిదానివలె చేయవలయును. భోగమున రంభవలె యుండవలెను. భర్తకు ఆలోచనచెప్పునప్పుడు మంత్రివలె చెప్పవలెను. భర్తకు భోజనము పెట్టుటలో తల్లివలె పెట్టవలెను. ఇదియే ఉత్తమస్త్రీ లక్షణము.

క. పరనారీసోదరుఁడై
పరధనముల కాసపడక ♦ పరులకుహితుఁడై
పరులు దను బొగడ నెగడక
పరులలిగిన నలుగనతఁడు ♦ పరముఁడు సుమతీ. 68

టీ. పర...డై=ఇతరస్త్రీలకు తోడబుట్టినవానివలె నుండువాడై, పర=ఇతరులయొక్క, ధనములకు=ద్రవ్యములకు, ఆసపడక=ఆసింపక, పరులకు=ఇతరులకు, హితుఁడై=హితముచేయువాడై, పరులు=ఇతరులు, తన్నుఁగ=తన్ను, పొగడఁగ=స్తుతింపగా, నెగడక=మిట్టిపడక, పరులు=ఇతరులు, అలిగినఁగ=కోపించినప్పటికి, అలుగని=కోపించని, అతఁడు=వాఁడు, పరముఁడు=ఉత్తముఁడు.

తా. ఇతరస్త్రీలను తన అప్పచెల్లెండ్రవలె చూచుకొనుచు ఇతరుల ధనములకు ఆశలేక ఇతరులకు సాధ్యమగునంత సహాయపడుచు ఇతరులు తన్ను పొగడినను ఉబ్బక తన్నొకరు కోపించినను వారిని మరల తాను కోపించకనుండువాడే ఉత్తముఁడు.

క. పరసతి కూటమిగోరకు
పరధనముల కాసపడకు ♦ పరునెంచకుమీ
సరిగాని గోష్ఠి సేయకు
సిరిచెడిచుట్టములకడకు ♦ జేరకు సుమతీ. 69

టీ. సుమతీ! పరసతి=ఇతరస్త్రీయొక్క, కూటమిన్=కలియికను కోరకు=ఇష్టపడకు, పరధనములకు=ఇతరులయొక్క ధనములకు, ఆసపడకు=ఆశపడఁబోకుము, పరున్=ఇతరుని, ఎంచకుమీ=తప్పులుపెట్టకుమీ, సరిగాని గోష్ఠి=చెడ్డవారితో స్నేహము, చేయకు=చేయకుము, సిరిచెడి=ధనమంతయుపోయి, చుట్టములకడకు=బంధువులవద్దకు, చేరకు పోకుము.

తా. ఇతరస్త్రీల పొందును కోరగూడదు, ఇతరులధనముకై ఆశపడరాదు. ఇతరునియందు నేరములెంచగూడదు. స్నేహము చేయతగనివారితో స్నేహముచేయకుము. ధనముపోయినతర్వాత బంధువుల పంచకు పోగూడదు.

క. పరసతుల గోష్ఠినుండిన
పురుషుఁడు గాంగేయుఁడైన ♦ భువినిందపడున్
పరసతిసుశీలయైనను
పరసంగతినున్న ♦ నిందపాలగు సుమతీ 70

టీ. భువిన్=భూమియందు, పరసతుల=ఇతర స్త్రీలయొక్క, గోష్ఠిన్=పొందున, ఉండినపురుషుఁడు=ఉన్నమనుజుఁడు, గాంగేయుఁడైన=వివాహముచేసికొనక బ్రహ్మచర్య వ్రతముగా యున్న భీష్ముఁడైనను, నిందపడున్=అపవాదముపొందును, పరసతి=ఇతర

స్త్రీ, సుశీలమైనను=మంచి స్వభావము గలదియైనను, పరసంగతిన్=ఇతరునిపొందుతో, ఉన్న యెడలన్=ఉండినట్లయితే, నిందపాలగు=నిందనుపొందును.

తా. బ్రహ్మచర్యవ్రతముగలిగి స్త్రీయనుమాటకలలోనైనను తలపని భీష్ముడైనను స్త్రీతో కలసియున్న యెడలనిందపొందును. స్త్రీ యెంతమంచిగుణములు కలదైనను ఇతరునితోనున్న యెడల నిందపాలగును.

క. ఒరునాత్మఁదలచు సతివిడు
మఱుమాటలు పలుకుసుతుల ♦ మన్నింపకుమీ
వెఱపెఱుఁగని భటునేలకు
తఱుచుగసతి గవయబోకు ♦ తగదుర సుమతీ 71

టీ. సుమతీ! ఒరున్=ఇతరుని, ఆత్మన్=మనస్సునందు, దలఁచు=తలఁచునట్టి, సతిన్=పెండ్లామును, విడు=విడువుము, మఱుమాటపలుకు=ఎదిరించిమాటాడు, సుతులన్=కుమారులను, మన్నింపకుమీ=గౌరవింపకుము, వెఱపు=భయము, ఎఱుఁగని=ఎఱుఁగనట్టి, భటున్=నౌకరును, ఏలకు=ఏలకుము, సతిన్=పెండ్లామును, తఱుచుగన్=మాటిమాటికిని, కవయ=పొందుటకు, పోకుము=వెళ్ళకుము.

తా. పైకెంతయో ప్రేమముగానుండి లోలోన ఇతరపురుషులగోరుచుండుస్త్రీని విడువవలెను. ఎదిరించి మాట్లాడు కొడుకులను ప్రేమించగూడదు. భయమెఱుగక యిచ్చవచ్చినట్లు సంచరిం

చునౌకరును ఉంచగూడదు. పెండ్లముతో మాటిమాటికి సంభో గించుటకు పోగూడదు.

క. పరులకునిష్టము సెప్పకు
పొరుగిండ్లకు పనులులేక ♦ బోవకుమెప్పుడున్
ఒరుగదిసిన సతిగవయకు
మరుదుగ బిరుసైన హయము ♦ నెక్కకు సుమతీ 72

టీ. సుమతీ! పరులను=ఇతరులకు, ఇష్టము=అభిప్రాయమును, చెప్పకు=చెప్పకుము, పనులులేక=కార్యములులేకుండ, పొరుగిండ్లకు=ఇరుగుపొరుగువారిండ్లకు, ఎప్పుడున్=ఎప్పుడును, పోకుము=వెళ్ళబోకుము, పరున్=ఇతరుని, కదిసిన=పొందినట్టి, సతిన్=స్త్రీని కవయకు=కలియకుము, ఎఱిగియు=తెలిసియు, బిఱుసైన=మదించిన, హయమున్=గుఱ్ఱమును, ఎక్కకు=ఎక్కవద్దు.

తా. తనయొక్క యభిప్రాయము నితరునకెవ్వనికిని దెలుపరాదు. పనిలేక యితరయిండ్లకు పోరాదు. వెళ్ళినయెడల దేనినైనను దొంగలించుటకు వచ్చెనని యనుమానింతురు. పరపురుషుని స్త్రీనికోరరాదు. మదించిన గుఱ్ఱము ఎక్కరాదు.

క. పర్వముల సతులుగవయకు
ముర్వీశ్వరు కరుణ నమ్మ ♦ యుబ్బకు మదిలో
గర్వింప నాలిబెంపకు
నిర్వాహము లేనిచోట ♦ నిలువకు సుమతీ 73

టీ. సుమతీ! పర్వములన్=పర్వములయందు, సతిని=పెండ్లా

మును, కలియకు=కూడకుము, మదిలో = మనస్సులో, ఉర్వీశ్వ రు = (ఉర్వీ + ఈశ్వరు) రాజుయొక్క కరుణ = దయను నమ్మి = విశ్వసించి, ఉబ్బకుము = సంతోషింపకుము, గర్వింపక = గర్వముకలుగునట్లుగా, ఆలి = పెండ్లమును, పెంపకు = పోషింపకుము, నిర్వాహము = సానుకూలము, లేనిచోట = లేనిస్థలమున, నిలువకుము = నిలిచియుండకుము.

తా. అమావాస్య, పూర్ణిమ, పాడ్యమి, అష్టమి, ఏకాదశి, చతుర్దశి మొదలగు పర్వదినములలో స్త్రీని భోగింపరాదు. రాజు దయ నిముషములమీద నుండును. ఈక్షణమున స్నేహముగా నుండును. పైక్షణమున కోపముగానుండును. కాన రాజులను నమ్మిగర్వపడరాదు. భార్యనుగర్వించునట్లుగాపెంచరాదు. కార్య సానుకూలములేని స్థలమున ఉండకూడదు.

క. పలుదోమిసేయు విడియము
తలగడిగిన నాటినిద్ర ♦ తరుణుల యెడలన్
బొలయలుక నాటికూటమి
వెలయింతని జెప్పరాదు ♦ వినరా సుమతీ. 74

టీ. సుమతీ! పలుదోమిసేయువిడియము = దంతధావనముచేసికొని వేసికొనినతాంబూలము, తలగడిగిన = తలంటుపోసికొనిన, నాటి = దినముయొక్క, నిద్ర = నిద్దురయును, తరుణుయెడల = స్త్రీలయందు, పొలయలుక = ప్రణయకలహమగు, నాటి = దినముయొక్క, కూటమి = స్నేహము. వెల = ఖరీదు, ఇంతని = ఇంతయని, చెప్పరాదు = చెప్పలేము, వినురా = ఇదివినుయూ.

తా. పండ్లుతోముకొని తాంబూలము వేసికొనినను తలంటు స్నానముచేసినపిమ్మట నిద్దురపోయినను స్త్రీలయొక్క ప్రణయకలహము తరువాతగల భోగమును యింతఖరీదు చేయునని చెప్ప లేము. అనగా మిక్కిలి ప్రియముగానుండును.

క. పాటెరుగని పతికొలువును
కూటంబున కెరుకబడని ♦ కోమలి వలపుఁ
జేటెత్తజేయు చెలిమియు
నేటికి నెదురీదినట్లు ♦ లెన్నఁగసుమతీ 75

టీ. సుమతీ! పాటు = చేయుపనియొక్కకష్టమును, ఎఱుగని = గుర్తెఱుగని, పతి = ప్రభువుయొక్క, కొలువును = సేవయును, కూటంబునకు = కలియుటకు, ఎఱుకపడని = తెలివిలేని, కోమలి = స్త్రీయొక్క, వలపుఁ = ప్రేమయును, పేటెత్తఁ = మోమోటములేక, చేయు = సేయునట్టి, చెలిమియు = స్నేహమును, ఎన్నఁగఁ = విచారింపఁగ, ఏటికి = నదికి, ఎదురీదినట్లు = ఎదురుగా నీతకొట్టునట్లుగానుండును.

తా. పనిచేయువానికష్టమెఱుంగలేనివాని సేవయును, ప్రేమయొక్క జ్ఞానములేని స్త్రీయొక్క సంభోగమును, మోమోటములేకుండునట్టి స్నేహమును ఏటికెదురీదినట్లుండును, అనగా మిక్కిలికష్టముగాను సుఖములేకుండ నుండును.

క. పాలనుగలసిన జలమును
పాలవిధంబుననె యుండు ♦ బరికింపంగా

పాలచవిజెరుచు గావున
బాలసుడగు వానిపొందు ♦ వలదుర సుమతీ. 76

టీ. సుమతీ! పాలను = పాలయందు, కలిసిన = కలిసినట్టి జలమును = నీరుకూడ, పాలవిధంబుననే = పాలరీతిగనె, ఉండున్ = ఉండును, పరికింపంగాన్ = పరిశీలింపఁగా, పాలచవి = పాలయొక్క రుచి, చెఱుచున్ = చెడఁగొట్టును, కావునన్ = కాబట్టి, బాలసుఁడు = చెడ్డవాఁడు, అగువాని = అగునట్టివానియొక్క, పొందు = స్నేహము, వలదుర = వద్దు.

తా. పాలలో పోసిన నీరుకూడ పాలవలెనేయుండును. కాని పాలయొక్క రుచిని పోగొట్టును. చెడ్డవాని స్నేహముచేయరాదు. చెఱుపు గలిగించును.

క. పాలసునకైన యాపద
జాలింబడి తీర్పవలదు ♦ సర్వజ్ఞునకున్
దేలగ్ని బడఁగ బట్టిన
మేలెరుగునె మీటుగాక ♦ మేదిని సుమతీ. 77

టీ. సుమతీ! మేదినిన్ = భూమియందు, పాలసునకు = చెడ్డవానికి, ఐన = ప్రాప్తించిన, ఆపద = ఆపత్తువిషయములో, జాలింబడి = జాలిపడి, సర్వజ్ఞునకున్ = అన్నియు తెలిసినవానికైనను, తీర్పఁతగదు = తీర్చుటకూడదు, తేలు = తేలును, అగ్నిన్ = నిప్పునందు, పడఁగన్ = పడగా, పట్టిన = పట్టుకొనినయెడల, మీటుగాక = మీటునుగాక, మేలెఱుఁగునె = మేలును తెలిసికొనునా.

తా. చెడ్డవానికెవ్వనికి కాని యొకగొప్పయాపత్తువచ్చినపుడు

వానిపై జాలిపడి ఆ యాపత్తునుతప్పించుట యెట్టివానికిని గూడదు. అట్లు తప్పించినను వాఁడు మేలును తెలిసికొనలేక అపకారముచేయును లోకములో తేలు అగ్నిలోపడుచుండఁగా పడకుండ దానిని పట్టుకొనిన యెడల కుట్టకమానదు.

క. పిలువని పనులకు బోవుట
గలయని సతిమమత రాజుగానని ♦ కొలువుల్
బిలువని పేరంటంబును
వలవని చెలిమియును జేయ ♦ వలదుర సుమతీ. 78

టీ. సుమతీ! పిలువని = ఆహ్వానముచేయని, పనులకు = కార్యములకు, పోవుట = వెళ్లుట, కలయని = మనస్సుకలియని, సతి = స్త్రీయొక్క, మమత = ప్రేమ. రాజు = ప్రభువు, కానని = పరిశీలించని, కొలువుల్ = ఉద్యోగమును, పిలువని = ఆహ్వానముచేయని, పేరంటంబును = పేరంటమునకు, వలవని = ఒల్లని, చెలిమియును = స్నేహమును, చేయవలదుర = చేయవద్దు.

తా. పిలువని పనులకు వెళ్ళుట, తనకు మనస్సుకలియని ప్రేమయును రాజు పరిశీలించని యుద్యోగమును పిలువని పేరంటమునకును తన్ను ప్రేమించని స్నేహమును చేయకూడదు.

క. పురికిని ప్రాణము కోమటి
వరికిని ప్రాణంబు నీరు ♦ వసుమతిలోనన్
గరికిని ప్రాణము తొండము
సిరికిని ప్రాణంబు మగువ ♦ సిద్ధము సుమతీ. 79

టీ. వసుమతిలోనన్ = భూమిలో, పురికిని = ఊరికి, కోమటి

= వైశ్యుఁడే, ప్రాణము = ప్రాణమువంటివాఁడు, వరికిని = వరి పైరునకు, నీరు = ఉదకము, ప్రాణంబు = ప్రాణమువంటిది, కరికిని = ఏనుగునకు, తొండము = తుండము, ప్రాణము = ప్రాణమువంటిది, సిరికిన్ = సంపత్తునకు, మగువ = ఆడుది, ప్రాణము = ప్రాణమువంటిది.

తా. ప్రాణమేయందఱకును ప్రధానమగు వస్తువు ప్రాణములేనియెడల నేమియులేదు. ఊరికి కోమటియే ప్రాణము వరికి నీళ్లే ప్రాణము. ఏనుగునకు తొండమే ప్రాణము. సంపదకు ఆడుదియే ప్రాణము. ఇవిలేనియెడల నన్నియు వ్యర్థములు.

క. పులి పాలు దెచ్చి యిచ్చిన
నలవడగా గుండెగోసి ♦ యరచే నిడినన్
దలపొడుగు ధనము బోసిన
వెలయాలికి కూర్మిలేదు ♦ వినురా సుమతీ. 80

టీ. సుమతీ! పులిపాలు = పెద్దపులియొక్కపాలు, తెచ్చియిచ్చినన్ = తెచ్చియిచ్చినప్పటికి, గుండె, కోసి, అలవడగాన్ = ప్రీలుగా, అరచేన్ యిడినన్ = అరచేతులో బెట్టినప్పటికి, తలపొడుగు ధనమున్ పోసిన = నిలువెత్తుగా, డబ్బు, కుప్పపోసినను, వెలయాలికి = బోగముదానికి, కూర్మి = ప్రేమ, లేదు, వినురా = వినుము.

తా. పులిని బట్టుటయే కష్టము. ఇట్టిసందర్భములో పులినిబట్టి పాలుపితికి, అట్టిపాలు తెచ్చియిచ్చినను ప్రాణముపోవుట కొప్పుకొని తన గుండెయే కోసి దాని యరచేతిలో పెట్టినను, నిలువెత్తున ధ

నముపోసినను పలువురిపై ప్రేమగల భోగముదానికి పై యసాధ్యపు పనులు చేసినట్టి వానియందునై తమ ప్రేమ లేదు. అనగా భోగముదాని ప్రేమ వట్టిమాయయని తెలిసికోవలెను.

క. పెట్టిన దినముల లోపల
నట్టడవులనైన వచ్చు ♦ నానార్థములున్
బెట్టని దినముల కనకపు
గట్టెక్కిన నేమి రాదు ♦ గదరా సుమతీ. 81

టీ. సుమతీ! పెట్టిన దినములలోపలన్ = ప్రాప్తిగలదినములందు, నానార్థములున్ = సమస్తవస్తువులును, నట్టడవులకైన = అడవులమధ్యకైనను, వచ్చున్ = వచ్చును, పెట్టనిదినములన్ = ప్రాప్తిలేనిదినములలో, కనకపుఁగట్టెక్కినన్ = బంగారుకొండయగు మేరువెక్కినను, ఏమిన్ = ఏమియు, లేదు = కదరా=కదా?

తా. అదృష్టము గలిగిన దినములందు అడవులోకూర్చుండినను సమస్తవస్తువులును వచ్చును. అదృష్టములేనప్పుడు మేరు పర్వతమెక్కినను ఏమియురాదు.

క. పొరుగున పగవాఁడుండిన
నిరవొందగ వ్రాతకాఁడు ♦ యేలికయైనన్
ధరఁగాపు కొండెమైనను
కరణాలకు బ్రతుక లేదు ♦ గదరా సుమతీ. 82

టీ. సుమతీ! పొరుగునన్ = ఇంటిప్రక్కను, పగవాఁడు = విరోధి, ఉండినన్ = ఉన్నయెడల, ఇరవొందగన్ = ఒప్పునట్లుగా, ఏలిక = ప్రభువు, వ్రాఁతకాఁడే = వ్రాఁతనేర్చినవాఁడే, ఐయినన్

= అయినను, ధరణ్ = భూమియందు, కాఁపు = సేవ్యగాఁడు, కొండెమైనను = చాడీలుచెప్పువాఁడైనను, కరణాలకు = గ్రామ కణములకు, బ్రతుకు = జీవనము, లేదు.

తా. ఇంటిపోరుగుసవిరోధియిన్న యెడలను తనపై ప్రభువు మంచి వాఁడితనేర్చిః వాఁడైనను, కాపువాఁడు చాడీలుచెప్పువాఁడైనను, కర ణాము జీవించుట కష్టము.

క. బంగారు కుదువబెట్టకు
సంగరమున పాఱిపోకు ♦ సరసుడవై తే
నంగడి వెచ్చము లాడకు
వెంగలితో జెలిమి వలదు ♦ వినరా సుమతీ. 83

టీ. సుమతీ! బంగారు = బంగారమును, కుదువణ్ = తాకట్టునకు, పెట్టకు = ఉంచకుము, సంగరమునణ్ = యుద్ధమునందు, పాఱిపోఁకు = పాఱిపోకుము, సరసుడవు = సరసముగలవాడవు, ఐతేన్ = అయినయెడల, అంగడిణ్ = దుకాణమందు, వెచ్చములు, ఆడకుము = తీసుకొనిరాకుము, వెంగలితో = పిచ్చివానితో, చెలిమి = స్నేహము, వలదు = వద్దు, వినరా = వినుమురా.

తా. బంగారమును తాకట్టుగ నుంచరాదు. యుద్ధమునుండి పాఱిపోరాదు. దుకాణమందు అప్పుచేసి వెచ్చములు తీసికొని రాకూడదు. పిచ్చివానితో స్నేహముచేయవద్దు.

క. బలవంతుడు నాకేమని
పలువురతో నిగ్రహించి ♦ పలుకుటమేలా

తా. మాటకు నిజమే జీవము. కోటకు గొప్పనైనిరులే ప్రాణము. ఆడుదానికిఅభిమానమేజీవము. చీటికి చేవ్రాలేప్రధానము.

క. మానఘను డాత్మధృతి చెడి
హీనుండగు వాని నాశ్ర ♦ యించుట యెల్లం
మానెడు జలములలోపల
నేనుగు మెయి దాచినట్లు ♦ లెరుగుము సుమతీ. 88

టీ. సుమతీ! మానఘనుఁడు= గొప్పగౌరవముగలవాఁడు, ఆత్మధృతి= తనయొక్క ధైర్యమునుచెడి, హీనుండగువానిన్ = హీనుడైనవానిని, ఆశ్రయించుటయెల్లన్ = ప్రాపుగోరుట, మానెడు జలములలోపలన్ = మానెడునీటిలో, ఏనుగు, మెయిన్ = శరీరమును, దాచినట్లు=దాచినరీతిగా, ఎఱుగుము = తెలిసికొనుము.

తా. మానవంతుడు కాలవశంబున ధైర్యముచెడి తక్కువవాని నాశ్రయించుట మానెఁడునీటిలో ఏనుగు తనశరీరమును దాచినట్లుగా నుండును.

క. రా పొమ్మని పిలువని యా
భూపాలుని గొల్వ భుక్తి ♦ ముక్తులు గలవే
దీపంబు లేని యింటను
జేపున కిళ్ళాడినట్లు ♦ సిద్ధము సుమతీ. 89

టీ. సుమతీ! రాపొమ్మని = రమ్ము పొమ్ము అని, పిలువని = ఆహ్వానముచేయని, ఆభూపాలునిన్ = రాజును, కొల్వన్ = కొల్వగా, భుక్తి ముక్తలు = జీవమును, మోక్షమును, కలవే = కలవా అనగా లేవు, దీపంబు = దీపము, లేనియింటను = లేనిగృ

హాము న, చేపునకిళ్లు = చేపట్లాట, ఆడినట్లు = ఆడినవిధము, సిద్ధము = నిజము,

తా. దీపములేని చీకటింటిలో చేపట్లాట ఆడినెంత సొగసుగా నుండునో రమ్మి పొమ్మని మర్యాదచేయని ప్రభువు సేవయునట్లే యుండును.

క. రూపించి పలికి బొంకకు
పాపగు చుట్టంబు నెగ్గు ♦ పలుకకు మదిలో
గోపించు రాజుగొల్వకు
పాపపు దేశంబుసొరకు ♦ పదిలము సుమతీ. 90

టీ. సుమతీ! రూపించి= రూఢిచేసి, పలికి = చెప్పి, బొంకకు = అబద్ధమాడకుము, ప్రాపగు = ఆధారమగు, చుట్టంబున్ = చుట్టమును, ఎగ్గుపలకకు = ఎగ్గులాడకుము, మదిలో = మనస్సునందు, కోపించురాజున్ = కోపపడురాజును, కొల్వకు = సేవింపకుము, పాపపుదేశంబున్ = పాపాత్ములుగల స్థలము, చొరకు = ప్రవేశింపకుము, పదిలము = జాగ్రత్త.

తా. మొదట చెప్పినదానిని లేదని యబద్ధమాడుట, తనకు అండయైన బంధువులను దూషించుట, ఎల్లప్పుడు కోపించుచుండు వానిని కొలుచుట పాపాత్ములున్న స్థలములో దిరుగుటయునుకూడదు.

క. లావుగలవానికంటెను
భావింపగ నీతిపరుడు ♦ బలవంతుండౌ
గ్రావంబంతగజంబును
మావటివాడెక్కినట్లు ♦ మహిలో సుమతీ. 91

టీ. సుమతీ! మహిలో = భూమియందు, గ్రావంబంత = కొండంత, గజంబును = ఏనుగును, మావటివాఁడును; ఎక్కినట్లు = ఎక్కినరీతిగా, లావుగలవానికంటెను = బలముగలవానికంటె, భావింపఁగ = విచారింపఁగ, నీతిపరుఁడు = నీతిగలవాఁడు, బలవంతుండు = బలముగలవాఁడు, ఔర = ఔను.

తా. కొండంత ఏనుగు కంటెను మావటివాఁడు ఎక్కువైనట్లు బలముగలవానికంటె నీతి గలవాఁడే బలముగలవాఁడు.

క. వరదైన చేనుదున్నకు
కరువైనను బంధుజనుల ♦ కడ కేగకుమీ
పరులకు మర్మముసెప్పకు
పిరికికి దళవాయితనము ♦ పెట్టకు సుమతీ. 92

టీ. సుమతీ! వఱదైన = వరదప్రవహించునట్టి, చేనుర = పొలమును, దున్నకు = దున్నకుము, కఱవైనర = కాటకమువచ్చినను, బంధుజనులకడకు = చుట్టాలవద్దకు, ఏగకుమీ = పోకుము, మర్మము = రహస్యము, పరులకు = ఇతరులకు, చెప్పకు = చెప్పకుము, పిఱికికి = పిఱికివానికి, దళవాయితనము = సేనాధిపత్యము పెట్టకు = ఈయకుము.

తా. వరదగల పొలమును దున్నుటయు, కరవైనప్పటికి బంధువులవద్దకేగుటయు, పిఱికివానికి సేనాధిపత్యమిచ్చుటయుతగదు.

క. వరిపంటలేనియూరును

ధరను పతిలేని గృహమును
నరయంగా రుద్రభూమి • యనదగు సుమతీ. 93

టీ. సుమతీ! ధరను = భూమియందు వరిపంట = వరిపైరు లేనియూరును = లేనట్టిగ్రామమును, దొరయుండనియూరు = ప్రభువు పాలింపనిగ్రామమును, తోడు = సాహాయ్యము, దొరకని = లభింపని, తెరువున్ = మార్గమును, పతిలేని = యజమానుఁడులేని, గృహమును = ఇల్లును, అరయంగా = విచారింపఁగా, రుద్రభూమి = వల్లకాఁడు, అనఁదగున్ = అనవచ్చును.

తా. వరిపంటలు పండనిగ్రామమును, ప్రభువేలనిగ్రామమును, సహవాసముదొరకని మార్గమును, యజమానుఁడైనవాఁడు లేని యిల్లును, వల్లకాటితో సమానము.

క. వినఁదగు నెవ్వరుచెప్పిన
వినినంతనె వేగపడక • వివరింపఁదగున్
కని కల్ల నిజముదెలిసిన
మనుజుఁడెపో నీతిపరుఁడు • మహిలో సుమతీ. 94

టీ. సుమతీ! మహిన్ = భూమియందు, ఎవ్వరు = ఎట్టివారు చెప్పినన్ = చెప్పినప్పటికి, వినఁదగున్ = వినవచ్చును. వినినంతనె = వినినతోడనె, వేగపడక = తొందరపడక, వివరింపఁదగున్ = విచారింపవలెను, కని = విచారించి, కల్లన్ = అబద్ధమును, నిజమున్ = నిశ్చయమును, తెలిసిన = తెలిసికొనిన, మనుజుఁడెపో = మనుష్యుఁడెసుమా, నీతిపరుఁడు = నీతిగలవాఁడు.

తా. ఎవ్వరుచెప్పినను విని దానిని బాగుగ విచారించి దాని

యొక్క అబద్ధమును, నిజమును తెలిసికోవలయునని తెలిసికొనిన వాఁడే నీతిగలవాఁడు.

క. వీడెముసేయనినోరును
చేడెలతో భాషణంబు ♦ చేయని నోరున్
పాడంగరానినోరును
బూడిదె కిరవైన పాడు ♦ బొందర సుమతీ. 95

టీ. సుమతీ! వీడెము = తాంబూలము, చేయని = వేయని, నోరును, చేడెలతో = స్త్రీలతో, భాషణంబు = ప్రసంగము, చేయని = సలుపనట్టి, నోరున్ = నోరును, పాడంగ = పాడుటకు, రానినోరును = తెలియనినోరును, బూడిదెకు, ఇరవు = స్థానము, ఐన = ఐనట్టి, పాడు = పాడుపడిన, బొందర = గొయ్యిసుమా!

తా. తాంబూలము వేసికొనని నోరును, స్త్రీలతో సత్ప్రసంగము సలుపని నోరును, సంగీతము పాడలేనినోరును, బూడిద పోయించు చుండెడి పనికిమాలిన గొయ్యియనవచ్చును.

క. వెలయాలి వలనఁగూరిమి
కలుగదు మఱి గలిగెనేని ♦ కడతేఱదుగా
పలువురు నడిచెడు తెరువున
బులుమొలువదు మొలిచెనేని ♦ బొదలదు సుమతీ. 96

సుమతీ! వెలయాలివలనన్ = భోగముదానివలన, కూరిమి = ప్రేమ, కలుగదు = పుట్టదు, మఱిన్ = మఱియు, కలిగెనేని = కలిగినయెడల, కడతేఱదుగా = తుదముట్టదుగదా, పలువురు = అనేకులు, నడచెడు = నడుచుచున్న, తెరువునన్ = దారియందు

పులు = గడ్డి, మొలవదు = అంకురింపదు, మొలిచెనేని = మొలచినయెడల, పొదలదు = అభివృద్ధి పొందదు.

తా. అంపబడును పడుచుదారిలో గడ్డి మొలచినను బ్రతుకక చచ్చిపోవునట్లుగా రోగముదానికి ప్రేమయుండదు ఉన్న నుకడ తేరదు.

క. శుభముల నొందని చదువును
అభినయముగ రాగరసము ♦ నందని పాటల్
గుభగుభలులేని కూటమి
సభ మెచ్చని మాటలెల్ల ♦ చప్పన సుమతీ 97

టీ. సుమతీ! శుభములన్ = మంగళములను, ఒందని = పొందని, చదువును = విద్యయును, అభినయమును = అభినయశాస్త్రమును. రాగరసమున్ = సంగీత మందలి రాగములయొక్క రసమును, అందని = లేని, పాటల్ = పాటలును, గుభగుభలు = ఆనందమును తెలుపు హాహావిషులు, లేని కూటమి = లేనట్టిసభయును, సభన్ = సభయందు, మెచ్చని = మెచ్చుకొనని, మాటలు = పలుకు, ఎల్లన్ = అన్నియును, చప్పన = చప్పగానుండునవి.

తా. ఉపయోగమునకు రాని చదువును అభినయమును సంగీతములేని ఆటయును సంతోషము మొదలగునవి లేని సభయును సభలోమెప్పుకొనని మాటయును వ్యర్థములు.

క. సరసము విరస కొఱకే
పరిపూర్ణసుఖంబు లధిక ♦ బాధల కొఱకే
పెరుగుట విరుగుట కొఱకే
ధర తగ్గుట హెచ్చు కొఱకె ♦ తథ్యము సుమతీ. 89

టీ. సుమతీ! సరసము = వేళాకోళము, విరసముకొఱకే = విరోధము పుట్టుట కొరకే, పరిపూర్ణ = నిండైన, సుఖంబులు = సౌఖ్యములు, అధిక = ఎక్కువైన, భాధలకొఱకే = కష్టములకే, పెరుగుట = వృద్ధిపొందుట, విఱుగుట కొఱకే, విఱిగి పోవుటకే, ధర = ఖరీదు, తగ్గుట = తగ్గిపోవుట, హెచ్చుకొఱకె = తిరిగి ఎక్కువ యగుటకే, తథ్యము = నిజము.

తా. ఎక్కువ వేళాకోళము మాటలవలన విరోధము వచ్చును ఎక్కువ సౌఖ్యములు పొందుట దుఃఖములు కలుగును. ఎక్కువ అభివృద్ధి పొందుట నాశనమునకు మూలము. ఖరీదు తగ్గుట వలన తరువాత హెచ్చును.

క. మేలెంచని మాలిన్యుని
మాలను నగసాలివాని ♦ మంగలి హితుగా
నేలిన నరపతి రాజ్యము
నేల గలసిపోవు గాక ♦ నెగడదు సుమతీ. 99

టీ. సుమతీ! మేలు = చేసినయుపకారమును, ఎంచని = తలపని, మాలిన్యుని = పాపకర్ముని, మాలను = మాలవానిని, అగసాలివానిన్ = కంసాలివానిని, మంగలిన్ = మంగలివానిని, హితుగా = ఇష్టునిగా, ఏలిన = పాలించిన, నరపతి = రాజుయొక్క, రాజ్యము = దొరతనము, నేలన్ = భూమియందు, పడిపోవు = పడిపోవును, కాని = అంతేకాని, నెగడదు = వృద్ధిపొందదు.

తా. చేసినయుపకారము మఱచినవానిని, మాలవానిని, కంసాలివానిని, మంగలివానిని, స్నేహితులుగాబెట్టి రాజ్యముచేయు

రాజుయొక్క పాలనము నశించును గాని వృద్ధిపొందదు.

క. స్త్రీలయెడ వాదులాడకు
బాలురతో చెలిమిచేసి • భాషింపకుమీ
మేలైన గుణము విడువకు
నేలినపతి నింద సేయ • కెన్నఁడు సుమతీ. 100

టీ: సుమతీ! స్త్రీలయెడన్ = ఆడువారితో, వాదులాడకు = వాదములు పలుకకుము, బాలురతో = పిల్లలతో, చెలిమిన్ = స్నేహమునుచేసి, భాషింపకుమీ = మాట్లాడకుము, మేలైన = మంచిదైన, గుణమున్ = గుణమును, విడువకుము = విడిచిపెట్టకుము, ఏలిన పతిన్ = తనను పోషించుప్రభును, నిందసేయకు = నిందింపకుము.

తా. స్త్రీలతో నబద్ధమాడుట, పిల్లలతో స్నేహముచేయుట, మంచిగుణమును విడిచిపెట్టుట, తన్ను పోషించు యజమానుని నిందించుటయు, తగదు.

క. సిరిదా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ • సలిలముభంగిన్
సిరిదా పోయిన బోవును
కరి మ్రింగిన వెలగ పండు • కరణిని సుమతీ 101

టీ. సుమతీ! సిరి = సంపద, సలలితముగ = అందముగ, నారికేళ = కొబ్బరికాయలోని, సలిలము = నీటియొక్క, భంగిన్ = రీతిగా, తాన్ = తానే, వచ్చినవచ్చును = వచ్చిన రావచ్చును, సిరి = సంపద, కరి = ఏనుగు, మ్రింగిన = గుటకవేసిన, వెలగపం

మకరణినిన్ = వెలగపండుకరీతిగా, తాన్ = తానే, పోయిన = పోవును, పోయినను పోవచ్చును.

తా. సంపత్తు రమ్మనినకోరినప్పుడు రాదు. కొబ్బరికాయలో నీరు తనంతతానే వచ్చినదిగాని ఒకరుపోసినదికాదు. అటులనే సంపత్తు తనంతతానేవచ్చును. ఏనుగు వెలగపండును దినినపుడు లోపలిగుజ్జు తనంతటతానే వెళ్లును. పై యికకాయవలె నుండునులోన గుజ్జు ఎట్లువెళ్ళునది తెలియదు. సంపత్తు పోవునపుడు గూడ ఎవ్వరికిని తెలియబడక తనంతటతానేపోవును.

క. మదియొకని వలచియుండగ
మదిచెడియొక క్రూరవిటుడు ♦ మానక తిరుగన్
యదిచిలుక పిల్లిబట్టిన
చదువునెయాపంజరమున ♦ జగతినిసుమతీ. 102

టీ. సుమతీ! జగతిని = భూమియందు, ఒకనిన్ = ఒకానొకని, మదిన్ = మనస్సునందు, వలచి = ప్రేమించి, ఉండగన్ = ఉండగా, మదిచెడి = జ్ఞానములేక, యొక = ఒకానొక, క్రూరవిటుడు = చెడ్డవిటకాడు, మానక = విడువక, తిరుగన్ = సంచరించును, చిలుక; పిల్లి = మార్జాలము, పట్టిన = నివసించిన, ఆ పంజరమున = పంజరమందు, చదువునె = పలుకుటనేర్చుకొనునా?

తా. చిలుక నివసించుచున్న పంజరములోనే పిల్లియున్న యెడల చిలుక యెట్లుమాట్లాడలేదో ఒకపురుషుని మనస్సులో కోరియున్న స్త్రీని మరియొకడు వాంఛించిన యెడల అది వశముకానేరదు.

క. పుంస్త్రీత్వాహముతండ్రికి

పుత్త్రునిగనుగొనిపొగడఁగ
బుత్త్రోత్సాహంబునాఁడు • బొందుర సుమతీ. 103

టీ. సుమతీ! తండ్రికి = జనకునకు, పుత్త్రోత్సాహము = కొడుకు పుట్టినాడను సంతోషము, పుత్త్రుఁడు = కొడుకు, జన్మించినపుడె = పుట్టునపుడె, పుట్టదు = జన్మింపదు, జనులు = లోకులు, ఆపుత్త్రుని = ఆకుమారుని, కనుఁగొని = చూచి, పొగడఁగన్ = స్తోత్రము చేయఁగ, నాఁడు = ఆదినము, పుత్త్రోత్సాహంబు = కొడుకు పుట్టినను సంతోషము, పొందుర = పొందునురా.

తా. తండ్రికి కొడుకు పుట్టినను సంతోషము కొడుకు పుట్టఁగనే కలుగదు. ఆకుమారుని చూచి నల్గురు మెచ్చుకొనునపుడు కలుగును.

క. వేసరపుజాతిగాని
వీసముదాఁ జేయనిట్టి • వ్యర్థుఁడుగాని
దాసికొడుకైనఁగాని
కాసులుగలవాఁడెరాజు • గదరా సుమతీ. 104

టీ. సుమతీ! వేసరపుజాతిగాని = సంకరజాతివాఁడుగాని, వీసమున్ = కొంచెమైనను, తాన్ = తాను, చేయనట్టి = ఉపయోగింపని, వ్యర్థుఁడుగాని = వ్యర్థుఁడైనను, కాసులుగలవాఁడె = డబ్బుగలవాఁడె, రాజు; కదరా = కదా.

తా. సంకరకులమందుపుట్టినవాఁడైనను ఎందునకును పనికిరానివాఁడైనను దాసికొడుకైనప్పటికి డబ్బుగలవాఁడె రాజు.

సమాప్తము.

పద్యములు కంఠపాఠముచేయుటకు

జ్ఞాపిక.

శ్రీరాముని
అక్కఱకు
అడగినజీతం
అడియాస
అధరము
అప్పుగొని
అప్పిచ్చువాడు
అల్లునిమంచితనంబు
ఆఁకొన్నకూడె.
ఆఁకలియుడఁగని
ఇచ్చునదె
ఇమ్ముఁగ
ఉదుముండదె
ఉత్తమగుణములు
ఉదకముద్రావెడు
ఉపకారికి
ఉపమింప
ఎప్పటికెయ్యది
ఎప్పుడుదప్పులు
ఎప్పుడుసంపద
ఏఱకుమీ
ఒకయూరికినొక
ఒల్లనిసతి
ఓడలబండ్లును
కసుబలవంతుండై
కనకపుసింహా
కప్పకునొరగాలై
కమలములు నీటఁ
కరణము గరణము
కరణములననుస.
కరణముసాధై
కవిగానివాని
కాదుసుమీ
కారణములేని
కులకాంతతోడ
కూరిమిగల
కొంచెపునరుసంగతి
కొఱగానికొడుకు
కోమలివిశ్వాసం
గడనగలమగని
చీమలుపెట్టిన
చింతింపకు
చుట్టములుగాని
చేతులకుతొడవు
తడవోర్వక
తనకోపమె
తనయూరితపసి
తనకలిమి
తనవారులేని
తమలముసేయని
తలనుండువిషము
తలపొడుగు ధనము
తలమాసిన
తానుభవించు
దగ్గరకొండెము
ధనపతిసఖుడై
ధీరులకుచేయు
నడువకుమీ
నమ్మకుసుంకరి
నయమునబాలుం

నరపతులు మీర
నవరసభావా
నవ్వకుమీ
నీకే ప్రాణాధారము
పగవలదెవ్వరి
పతికకుదన్ను
పనిసేయునెడల
పరనారీసోదరుడై
పరసతికూటమి
పరసతులగోష్ఠి
ఒరునాత్మదలచు
పరులకునిష్టము
పర్వముల[illegible]ల
పలుదోమిసేయు
పాలిరుగనిపతి

పాలనుగలసిన
పాలసున్నైన
పిలువనిపనులకు
పూకినిబ్రాణము
పులిపాలుదెచ్చి
పెట్టినదినముల
పోరుగునపగవా
బంగారుకుదువ
బలవంతుడ
మండలపతి
మంత్రిగలవాని
మాటకుబ్రాణము
మానఘనుడాత్మ
రాపొమ్మనిపిలువని
రూపించి పలికి

లావుగలవాని
వరదైనచేనుదున్నకు
వరిపంటలేని
విసదగునెవ్వరు
వీడెముసేయని
వెలయాలివలన
శుభములనొందని
సరసమువిరసము
మేలెంచని
స్త్రీలయెడ
సిరిదావచ్చిన
మదియొకనివలచి
పుత్రోత్సాహము
వేసరపుజాతిగానీ